RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 240 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ గురువారం , ఆగష్టు 21, 2025 పేజీలు : 8 వెల: 3 రూ.

Volume: 03 Issue :240 Rangareddy Editor: Ganji Venkatesh Thursday, August 21, 2025 Pages:8 Price: 3/-

## రాజీవ్‌కు సిఎం తదితరుల నివాళి

హైదరాబాద్,ఆగష్టు20(పద్మక్రాంతి):



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా... సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితరులు ఘనంగా నివాళి అర్పించారు. రాజీవ్ ఆశయాలను ముందుకు తీసుకుని వెళతామని, రాహుల్‌ను ప్రధానిని చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, మండలి ఛీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

**ప్రధాని మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ తదితరుల హాజరు**

న్యూఢిల్లీ,ఆగష్టు20(పద్మక్రాంతి):

ఎన్డీయే ఉప రాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ బుధవారంనాడు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు మంత్రుల సమక్షంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను రాధాకృష్ణన్

మిగతా 3 లో

## తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం

- కీలకమైన బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టిన అమిత్ షా
- బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు
- ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన

న్యూఢిల్లీ,ఆగష్టు20(పద్మక్రాంతి):



తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం కలిగించేలా..కీలకమైన బిల్లును అమిత్ షా లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. అయితే బిల్లు ప్రతులు చించి గందరగోళం సృష్టించిన విపక్ష నేతలు

మిగతా 3 లో



# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

హైదరాబాద్,ఆగస్ట్20(పద్మక్రాంతి):

- హైటెక్ సిటీ కడతామన్నా వ్యతిరేకించారు
- అభివృద్ధిని కొనసాగించాలన్నదే మా పట్టుదల
- మూసీ ప్రక్షాళనతో ముందుకు సాగుతాం
- మరింత సుందర నగరంగా తీర్చిదిద్దుతాం
- ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపనలో రేవంత్

**రాజీవ్ గాంధీ వల్లే ఐటీ రంగంలో చాలా మంది రాణిస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆనాడు రాజీవ్ గాంధీ కంప్యూటర్ ను దేశానికి పరిచయం చేశారు.. పీవీ నర్సింహారావు స్పెషల్ ఎకనామిక్ జోన్ ను మంజూరు చేశారు..**

నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి హైటెక్ సిటీకి శంకుస్థాపన చేశారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఉమ్మడి రాష్ట్రంలో సీఎంలుగా వ్యవహరించిన చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్ర ఉందని వెల్లడించారు. 1994 నుంచి 2014 వరకు హైదరాబాద్‌ను అప్పటి సీఎంలు అభివృద్ధి చేసినట్లు- పేర్కొన్నారు. గూగుల్‌లాంటి ప్రముఖ సంస్థల్లో తెలుగువారు పెద్ద పదవుల్లో ఉన్నారని తెలిపారు. మన ప్రాంత విద్యార్థులు ఇక్కడే చదువు కోవాలని పలు సంస్థలు నిర్మించారని గుర్తు చేశారు. గచ్చిబౌలిలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసులకు సీఎం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అవహేళన చేశారు. హైదరాబాద్ నగరం సింగపూర్, టోక్యోతో పోటీ పడుతోంది. మన వద్ద అన్ని ఉన్నప్పుడు చిత్తశుద్ధితో పనిచేయడం కావాలి. అమెరికాలో మన ఐటీ- నిపుణులు పని చేయడం ఆపేస్తే స్తంభించిపోతుంది. రాష్ట్రంలో శాంతి భద్రతలతో కూడిన ఉద్యోగ భద్రత ఇచ్చాం. రాబోయే పదేళ్లలో వన్ బిలియన్



డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దుతాం అన్నారు. ఇప్పుడు మూసీ ప్రక్షాళన ఎందుకు అడ్డుకుంటున్నారు. మూసీ మురికిలో బతకాలని పేదలు ఎందుకు అనుకుంటారు? తెలంగాణ రైజింగ్ 2047తో అభివృద్ధి చేసుకుందాం. మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన జరగాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సరైన సౌకర్యాలు లేవు. అన్ని సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తుందోని రేవంత్ వెల్లడించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా నిర్మాణం చేపట్టనున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీలో భాగంగా 30 కోట్లు- ఈ భవన నిర్మాణానికి అపర్ణ కన్స్ట్రక్షన్ కేటాయించిందన్నారు. నిజాం నవాబులు

3 లో

## యూరియా కొరత తీర్చండి

- లేకుంటే రైతులతో కలిసి ఉద్యమిస్తాం
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు హెచ్చరిక



హైదరాబాద్,ఆగష్టు20(పద్మక్రాంతి):

తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అగ్ర తాంబూలం ఇస్తే రేవంత్ ప్రభుత్వం అద:పాతాళానికి తొక్కుతోందని మండిపడ్డారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి ఉండింది. కేసీఆర్ ప్రభుత్వం చెప్పులకు చెక్ పెట్టి రైతుల చెంతకు యూరియా అందించింది. నేడు రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పెయిల్ అయింది. సగంమంది రైతులకు రుణమాఫీ కాలేదు. వడ్లు అమ్మి మూడు నెలలు అయినా రైతులకు 1300 కోట్ల రూ-పాయలు బోనస్ డబ్బులు ఇవ్వలేదు. రుణమాఫీ పేరిట ఎంతకాలం రైతుల ఉసురు పోసుకుంటావ్

మిగతా 3 లో

## ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

- 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా
- ఎంపిలను అభినందించిన మంత్రి తుమ్మల

హైదరాబాద్,ఆగస్ట్20(పద్మక్రాంతి)



రాష్ట్రంలో రైతులకు తగినంత యూరియా సరఫరా చేయాలంటూ కేంద్రంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసేందుకు కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఈ మొత్తం ఈ వారంలో తెలంగాణకు సరఫరా చేసా-మని సదరు మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దీంతో కర్ణాటక నుంచి 10,800 మెట్రిక్ టన్నుల యూరియా షిప్

మిగతా 3 లో

## కంచె ఐలయ్యను ఎందుకు పోటీకి పెట్టలేదు

- ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఎవరూ సంప్రదించలేదు
- మేం ఏ పార్టీ కూటమిలోనూ లేము
- యూరియా ఎవరు ఇస్తే వారికే మద్దతు ఇస్తాం
- అయినా పార్టీలో ఆలోచించిన నిర్ణయిస్తాం: కెటిఆర్

హైదరాబాద్,ఆగష్టు20(పద్మక్రాంతి):



ఉప రాష్ట్రపతి ఎన్నిక విషయంలో ఇప్పటి వరకు తమను ఎవరూ సంప్రదించలేదని, అలాగే తాము ఏ కూటమిలోనూ లేనందు వల్ల ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ సమాధానం ఇచ్చారు. సెప్టెంబర్ 9లోపు తెలంగాణకు ఎవరు 2 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తే వారికే తమ మద్దతు ఉంటుందని కూడా కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రైతులకు యూరియా మోదీ ఇస్తే ఎన్డీఏకు, రాహుల్ ఇస్తే ఇండి

మిగతా 3 లో



## బొగ్గుగని కార్మిక సంఘం నేతగా కొప్పుల ఎన్నిక

హైదరాబాద్,ఆగష్టు20(పద్మక్రాంతి):

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడిగా కొప్పుల ఈశ్వర్ నియమితులయ్యారు. సంఘం కార్యవర్గ సమావేశంలో కొప్పుల ఈశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటి వరకు బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న కవిత స్థానంలో ఈశ్వర్‌ను ఎన్నికోవడం గమనార్హం. కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యకలాపాలను పార్టీ తరఫున ముందుకు తీసుకెళ్లేందుకు భారత రాష్ట్ర సమితి నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు కవిత అధ్యక్షురాలుగా ఉండగా ఇప్పటికే ఆమెను తొలగించారు. దీంతో ఆమె కార్యకలాపాలకు దూరంగా ఉంది.

## జస్టిస్ ఘోష్ కమిషన్‌పై హైకోర్టు విచారణ

**నేడు విచారణ చేపట్టనున్న ఉన్నత న్యాయస్థానం**

హైదరాబాద్,ఆగష్టు20(పద్మక్రాంతి):



కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై కెసిఆర్ పిటిషన్‌ను హైకోర్టు విచారణక స్వీకరించింది. కమిషన్ నివేదికను రద్దు చేయాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావులు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై తెలంగాణ హైకోర్టులో గురువారం విచారణ జరగనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ 2024 మార్చి 14న ప్రభుత్వం జారీ చేసిన జీవో 6ను కూడా అందులో సవాలు చేశారు. ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి, జస్టిస్ ఘోష్ కమిషన్‌ను పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేసే రాజకీయ వ్యూహంలో భాగంగా కమిషన్ నియామకం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని పిటిషన్లలో పేర్కొన్నారు.



## ప్రతీ పేద కుటుంబానికి సొంతిల్లు

- గృహనిర్మాణ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి
- వచ్చే మార్చి నాటికి 10 లక్షల ఇళ్ల నిర్మాణం
- సంక్రాంతి కల్లా 2 లక్షల ఇళ్లు పూర్తి
- అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు
- ఆరులక్షల మందికి ఇళ్లు కావాలని సర్వేలో తేలిందన్న మంత్రులు

3 లో

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# పేదలపక్షపాతి... జస్టిస్ సుదర్శన్ రెడ్డి

ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఏకగీగ్రంగా ఎంపిక చేయడంతో ఎన్నిక అనివార్యం అయ్యింది. బలాబలాలు గమనిస్తే ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం లాంఛనమే కానుంది. ఎందుకంటే ఎన్‌డిఎ కూటమికి తగినంత బలం ఉంది. అయితే ఇక్కడ అభ్యర్థుల గుణగణాలు, వారి వ్యక్తిత్వం పరిశీలిస్తే ఇద్దరూ వజ్రం తునకలే. వారివారి రంగాల్లో వారు తమ నిజాయితీతో బతుకుతున్న వారే. ఇప్పటివరకు 16 ఉప రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్, గోపాల్ స్వరూప్ పాఠక్, జస్టిస్ మహమ్మద్ హిదయతుల్లా, శంకర్‌దయాళ్‌శర్మలు మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన అన్ని ఎన్నికల్లో ప్రతిపక్షాలు అభ్యర్థిని నిలబెట్టాయి. ప్రధానమంత్రిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత 2017లో తొలిసారి జరిగిన ఎన్నికలో అధికారపార్టీ అభ్యర్థి ఎం.వెంకయ్యానాయుడుపైన ప్రతిపక్షాలు గోపాలకృష్ణ గాంధీని నిలబెట్టాయి. 2022లో జరిగిన ఎన్నికలో జగదీప్‌ధన్‌ఖడ్‌పై కర్ణాటకకు చెందిన మార్గరెట్ అల్వాను రంగంలోకి దింపాయి. ఇప్పుడు తెలంగాణకు చెందిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేశాయి. ఈ మూడు ఎన్నికల్లో ప్రతిపక్షాల నుంచి దక్షిణాదివారే అభ్యర్థులు కావడం విశేషం.ఈ పోటీ ఎలా ఉన్నా..ఎవరు గెలిచినా విభిన్న వ్యక్తిత్వాల కలగిన ఇద్దరు వ్యక్తుల గుణగణాలను తెలుసుకునే అవకాశం కలిగింది.ప్రధానంగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి న్యాయ కోవిదుడు. నిక్కచ్చిగా,నిర్మొహమాటంగా ఉండే వ్యక్తి. ఆయన సుప్రీం న్యాయమూర్తిగా ఇచ్చిన తీర్పులను పరిశీలిస్తే ఇది అర్థం అవుతుంది. జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి దేశంలో పేరొందిన ప్రగతిశీల న్యాయకోవిదుడు. ఆయన సుదీర్ఘ కాలం న్యాయ వ్యవస్థలో ఎన్నో హోదాల్లో పనిచేశారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం నిరంతరం ధైర్యంగా పోరాడారు. అంకుమించి పేదల పక్షపాతిగా పేరుంది. ఆయన రాసిన తీర్పులను చదివితే పేదలకు అనుకూలంగా ఎలా వ్యవహరించారు, రాజ్యాంగాన్ని, ప్రాథమిక హక్కులను ఎలా రక్షించారన్నది తెలుస్తుంది. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో వెంకయ్యనాయుడు తర్వాత పోటీ చేస్తున్న రెండో తెలుగు వ్యక్తిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నిలవనున్నారు. జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి 1946 జులై 8న రంగారెడ్డి జిల్లా ఆకుల మైలారంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో న్యాయశాస్త్రంలో పట్టా పొంది అదే సంవత్సరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్‌రెడ్డి వద్ద జూనియర్‌గా చేరారు. హైదరాబాద్ సిటీ- సివిల్‌కోర్టు, హైకోర్టుల్లో న్యాయవాదిగా వృత్తి జీవితం ప్రారంభించారు. 1988-90 మధ్య హైకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాదిగా సేవలందించారు. 1990లో సుమారు ఆరు నెలలపాటు- కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు స్టాండింగ్ కౌన్సిల్‌గానూ పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి న్యాయ సలహాదారుగా, స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందించారు. 1993లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1995 మే 2న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005 డిసెంబరు 5న గౌహతి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2007 జనవరి 12 నుంచి 2011 జులై 7 వరకు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా సేవలందించారు. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా నియమితులయ్యారు. ఆనాటి గోవా సిఎం పణిక్కర్ ఏరికోరి సుదర్శన్ రెడ్డిని లోకాయుక్తకు నియమించారు. ఓ రకంగా సుదర్శన్ రెడ్డి నిజాయితీ కారణంగానే ఈ పదవి దక్కింది. ప్రస్తుతం ఐఏఎంసీ శాశ్వత ట్రస్టీగా, బీసీ కులగణన అధ్యయన కమిటీ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మానవ హక్కుల పరిరక్షణకు పెద్దపీట వేశారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పలు కీలక తీర్పులు వెలువరిం

చారు. ఛత్తీస్‌గఢ్‌లో తీవ్రవాదులను ఎదుర్కోవడానికి ఏర్పడిన సల్వాజుడుంను నిషేధిస్తూ తీర్పు ఇచ్చారు. మానవ హక్కుల పరిరక్షణ, చట్టబద్ధ పాలన లక్ష్యంగా ఈ తీర్పు వెలువరించారు. ఆర్మీ వైద్య కళాశాలలో పదవీ విరమణ పొందిన సైనికులు, సైనిక సిబ్బంది వితంతువుల పిల్లలకు అడ్మిషన్‌లు నిరాకరించడం చెల్లదని, దీనివల్ల అణగారిన వర్గాలకు న్యాయం జరగదన్నారు. న్యాయవ్యవస్థ స్వతంత్రతను పరిరక్షిం చడంలో భాగంగా... న్యాయమూర్తులపై ఆరోపణలతో వచ్చే ప్రజాప్రయోజన పిటిషన్‌లను అనుమతించ రాదని పేర్కొన్నారు. హైకోర్టు న్యాయమూర్తిగా ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనానికి నేతృత్వం వహిస్తూ అసైన్డ్ భూసేకరణపై కీలకమైన తీర్పు వెలువరించారు. అసైన్డ్ భూములకు భూసేకరణ చట్టం కింద చట్టబద్ధమైన పరిహారం చెల్లించాలని తీర్పు వెలువరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పటి వరకు ఉప రాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలిరోజే రాజీనామా చేశారు. ఈ హఠాత్పరిణామం, ఇప్పటి వరకూ ఒక రాజ్యాంగ హోదాగా భావిస్తున్న ఉప రాష్ట్రపతి పదవి విలువపై చర్చకు దారితీసింది. మరో రాజ్యాంగ వ్యవస్థ అయిన ఎన్నికల కమిషన్ పనితీరుపై దాదాపు నెలరోజులుగా వర్షాకాల సమావేశాలు స్తంభించిపోయాయి. ప్రజల ఓట్లనే కొల్లగొడుతున్నారంటూ ప్రతిపక్షాలు వీధి ఆందోళనలకు దిగాయి. ఈ పరిస్థితుల్లో ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌తో పోటీకి నిలబెట్టేందుకు జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని ఇండియా కూటమి ఎంపిక చేసింది. గెలుపోట ములతో నిమిత్తం లేకుండా ఈ పోటీని సైద్ధాంతిక పోరుగా మార్చేందుకు, తమ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తమ నిర్ణయం దోహదపడుతుందని ఆ కూటమి నేతలు భావిస్తున్నట్లు- కనపడుతోంది. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి గతంలో నిజాయితీతో నడిచిన న్యాయకోవిదుడు. సుదర్శన్‌రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న నాలుగున్నరేళ్ల కాలంలో అప్పటి యూపీఏ ప్రభుత్వ నిర్ణయాలు చాలా వాటిని తప్పుపట్టారు. సహజవాయువు ప్రజలకు చెందుతుంది. దాన్ని వెలికితీసే కాంట్రాక్టర్ రిలయన్స్ కావచ్చు కాని దాని ధర ప్రభుత్వం నిర్ణయించాల్సిందేనని విస్పష్టంగా తీర్పు చెప్పిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. విదేశీ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని తిరిగి రప్పించడంలో విఫలమైన ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఆర్థిక నేరస్థులపై ప్రభుత్వం మెతకగా వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. వారిపై దర్యాప్తు చేసేందుకు సిట్‌ను నియమించాలని ఆదేశించారు. ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లను ఆదివాసీలతోనే తుదముట్టించేందుకు ఏర్పర్చిన సల్వాజుడుంను రాజ్యాంగ వ్యతిరేకమని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి సంచలన తీర్పు ఇచ్చారు. సామాన్యులను, ముఖ్యంగా చదువు రాని అమాయక ఆదివాసీ యువతను హింసాకాండకు పాల్పడేందుకు ప్రోత్సహించకూడదని, ఇలాంటి అనైతిక మార్గాలను రాజ్యాంగ విలువలు అనుమతించ బోవని ఆయన విస్పష్టీకరించారు. మొత్తంగా ఇప్పుడుసుదర్శన్ రెడ్డి వ్యక్తిత్వం, అతని తీర్పుల గురించి ప్రజలు తెలుసుకునే అవకాశం వచ్చింది. ఓ రకంగా ఇది సుదర్శన్ రెడ్డ ఔన్నత్యాన్ని వెలుగులోకి తీసుకుని వచ్చే ఎన్నికగా చూడాలి.

# రాధాకృష్ణన్ ఎంపికలో ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన పాత్ర



- **మోడీ ఏకపక్ష నిర్ణయాలపై కన్నేసిన సంఘ్**

న్యూఢిల్లీ,ఆగస్ట్20(పద్మక్రాంతి):

మోడీ ప్రధాని అయిన తరవాత బిజెపిలో ఉన్న సీనియర్లను ఒక్కొక్కరినే తప్పిస్తూ తనకు ఎదుర-ంలేకుండా చేస్తూ పోతున్నారు. 11 ఏళ్లుగా అదే సాగింది. వాజపేయి - అద్వాణీ తరానికి చెందిన వారందరినీ తప్పించిన తీరును చూశాం. అంతెందుకు అద్వానీనే తప్పించాడు. ఇలా గుర-ంభక్తిని ప్రకటించుకున్నారు. రామ్‌నాథ్ కోవింద్ కాకుండా తొలిసారే అద్వానీని రాష్ట్రపతిగా నిలిపే అవకాశం వచ్చినా తెలివిగా వ్యవహరించారు. దీంతో అద్వానీ రక్తం ధారపోసిన పార్టీలోనే చులకనకు గురయ్యారు. రాజ్యాంగ పదవిని అనుభవించే అవకాశం లేకుండా పోయింది. లేకుంటే మాజీ రాష్ట్రపతిగా అయినా అద్వానీ ఉ ండేవారు. ఇలా మురళీమనోహర్ జోషి లాంటి వారినికూడా పక్కన పెట్టేశారు. అలాగే వెంకయ్యనాయుడును కూడా ఉపరాష్ట్రపతిని చేసి, ఆయనను కూడా బిజెపికి దూరం చేశారు. ఉ పరాష్ట్ర పతి కావడంతో తల్లిలాంటి పార్టీకి దూరం అయ్యానని ఇటీవల వెంకయ్యనాయుడు ఆవేదన చెందారు.

తాజా ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో రాజ్‌నాథ్‌సింగ్‌ను నిలబెడతారని ప్రచారం జరిగింది. దీంతో రాజ్‌నాథ్‌ను కూడా తప్పించే ఎత్తుగడ మొదలయ్యిందని అనుకున్నారు. కానీ అనూహ్యంగా ఆర్‌ఎస్‌ఎస్ రంగంలోకి దిగినట్లుగా కనిపిస్తోంది. ఈ మధ్య మోడీ కొంత దూకుడుగా వ్యవహరిస్తూ, ఆర్‌ఎస్‌ఎస్‌తో పనేముందన్న రీతిలో సాగారనే విమర్శలు వచ్చాయి. దీంతో 75 ఏళ్ల వ్యవహారంతో మోహన్ భగవత్ ఒక ఝలక్ ఇచ్చారు. అలాగే తెరవెనక కష్టపడుతున్న ఆర్‌ఎస్‌ఎస్‌ను కాదని సాగడం కష్టమని సంకేతాలు ఇచ్చారు.

ఈక్రమంలో జగదీప్ దన్‌ఖడ్ స్థానంలో మహా-రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి పదవికి నరేంద్రమోదీ ప్రభుత్వం ఎంపిక చేయడం చూస్తుంటే ఆర్‌ఎస్‌ఎస్ బలంగా తన-ముద్ర వేసిందని అనుకోవాలి. మామూలుగా ఆయితే తనకు నచ్చిన,నమ్మిన బంటును నియమించుకోవడం మోదీ అలవాటు చేసుకున్నారు. అయితే ఇటీవలి కాలంలో కీలకమైన పదవుల్లో ఆరెస్సెస్ నేపథ్యం ఉ న్నవారిని నియమించి, ఆ సంస్థను సంతృప్తిపరిచే ప్రయత్నాలను మోదీ చేయడం మారుతున్న పరిస్థితులకు నిదర్శనం. బీజేపీకి వారి అండదండలు అవసరం లేదని పార్టీ అధ్యక్షుడు జగత్‌ప్రకాశ్ నడ్డా గత ఏడాది అన్నప్పుడున్న పరిస్థితులు వేరు. ఇప్పుడున్న పరిస్థితులకూ తేడా కనిపిస్తోంది. అందుకే అనివార్యంగా ఆర్‌ఎస్‌ఎస్ నేపథ్యం ఉన్న రాధాకృష్ణన్ను ఎంపిక చేయక తప్పలేదు. ఓ రకంగా చెప్పాటంలే మోడీ నిరంకుశ విధానాలను గమనిస్తూ వచ్చిన ఆర్‌ఎస్‌ఎస్ మెల్లగా రంగంలోకి దిగందన్న ప్రచారం కూడా ఉంది. రేపటి బిజెపి అధ్యక్ష ఎన్నికల్లో కూడా ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన భూమిక పోషిస్తుందనడంలో సందేహం లేదు. ఇకపోతే రాధాకృష్ణన్ కూడా సామాన్య వ్యక్తి కాదు. ఆయన తన 16 సంవత్సరాల వయస-ంలో ఆర్‌ఎస్‌ఎస్‌కు అంకితమయ్యారు. 'సంఘ్' తిరుప్పూర్ టౌన్ సంఘ చాలక్‌గా తర్వాత జిల్లా సంఘ్ చాలక్‌గా పనిచేసిన తర్వాత 1974లో ఎమర్జెన్సీకి ముందు జనసంఘ్‌లో చేరారు. 1980లో భారతీయ జనతా పార్టీ ఏర్పడ్డప్పుడు రాధాకృష్ణన్ అటల్ బిహారీ వాజపేయికి సహా-యకుడుగా ఉన్నారు. బీజేపీ భావజాలానికి ఆయన నిబద్ధత తిరుగులేనిది. తమిళనాడులో 19 వేల కిలోమీటర్ల పాటు- యాత్ర చేసి తమిళనాడులో బీజేపీ అంటే రాధాకృష్ణన్ అననట్లుగా పార్టీకోసం కృషి చేశారు. 1998లో రాధాకృష్ణన్ పోటీ- చేసిన కోయంబత్తూర్ నియోజకవర్గంలో ప్రచారం చేసేందుకు బీజేపీ నేత లాల్ కృష్ణ ఆద్వాణీ వచ్చినప్పుడే ఆయన పాల్గొనాల్సిన ఎన్నికల సభలోనూ, ఇతర ప్రాంతాల్లోనూ బాంబులు పేలి 85 మంది మ-రణించారు. ఒక పత్రికా విలేఖరికి ఇంటర్వ్యూ ఇవ్వడం వల్ల ఆద్వాణీ కోయంబత్తూర్‌కు ఆలస్యంగా వచ్చారు. ఆయనకుస్వాగతం పలికేందుకు రాధాకృష్ణన్ విమానాశ్రయానికి రావడంతో కోయంబత్తూరుకు వెళ్లలేదు. వారిద్దరూ సకాలంలో సభకు చేరుకుని ఉంటే పరిస్థితి ఎలా ఉ ండేదో బాంబు పేలుళ్లను బట్టి అర్థంచేసుకోవచ్చు. సంఘ్‌ను రాధాకృష్ణన్ కోయంబత్తూర్‌లో బలోపేతం చేసినందుకే తీవ్రవాదులు ఆ ప్రాంతాన్ని ఎంచుకున్నారనేది స్పష్టమయింది. ఆ ఎన్నికల్లో కోయంబత్తూర్‌లో హిందూ ఓటర్లు సంఘటిత మై రాధాకృష్ణన్ అఖండ మెజారిటీతో గెలిచారు. ఈ క్రమంలో పరిణామాలను గమనిస్తే రాధాకృష్ణన్‌ను ఎంపిక చేయడంలో ఆర్‌ఎస్‌ఎస్ ముందున్నదన్నది స్పష్టం అయ్యింది. అందుకేనేమో మోడీ ఇటీవల తరచూ మోహన్ భగవత్ బాటలో నడుస్తున్నారు. నాగపూర్ ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఎర్రకోటలో మోదీ తన ప్రసంగంలో ఆర్‌ఎస్‌ఎస్‌ను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇదంతా కూడా ఆర్‌ఎస్‌ఎస్‌ను కాదని ఏమీ చేయలేరన్న సంకేతాలు బలంగా వస్తున్నాయి. అందుకే పార్టీ రాష్ట్ర అధ్యక్షుల ఎంపికలో కూడా ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం పనిచేసింది. రేపటి పార్టీ అధ్యక్ష ఎన్నికపైనా ఈ ప్రభావం ఉంటుంది.

# ఆన్‌లైన్ గేమింగ్ నిషేధం తగదు

- **అవసరమైతే నియంత్రణ విధించండి**
- **అమిత్ షాకు ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ వినతి**

న్యూఢిల్లీ,ఆగస్ట్20(పద్మక్రాంతి):

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ఆగడాలు ఇటీవల మరీ పెరిగిపోయాయి. దీన్ని అరికట్టడంలో భాగంగా 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈ బిల్లుకు కేబినేట్ తాజాగా ఆమోదం తెలిపింది. అయితే ఈ బిల్లుపై ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు లేఖ రాసింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌లను అరికట్టేందుకు కేంద్రం తీసుకొచ్చే బిల్లు కారణంగా తమ రంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని ఏఐజీఎఫ్ ఆందోళన వ్యక్తంచేసింది. ఇది అమల్లోకి వస్తే తమ పరిశ్రమకు భారీ నష్టం జరుగుతుందని, కోట్లమంది చట్టబద్ధమైన గేమర్‌లు అక్రమంగా నెట్‌వర్క్‌లను నడిపేవారి వైపు వెళ్లేలా చేస్తుందని ఆవేదన వ్యక్తంచేసింది. అంతేకాక.. ఈ రంగంలోని అనేకమంది ఉద్యోగులపై కూడా దీని ప్రభావం ఉ ంటుందని హెచ్చరించింది. ఈసందర్భం గా దీన్ని పూర్తిగా నిషేధం విధించేకంటే.. దానిపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని కేంద్రానికి సూచించింది. ఆటగాళ్లను రక్షించడంతో పాటు- వారు బాధ్యతాయ-ుతంగా ఆడేలా చర్యలు తీసుకోవాలని కోరింది. కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలని, పరిశ్రమను పూర్తిగా చీకట్లోకి నెట్టేయొద్దని అభ్యర్థించింది. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ వాడకం ఇటీ-వల విపరీతంగా పెరిగిపోయింది. దీనికి బానిసైన కొందరు అప్పుల ఊబిలో కూరుకుపోయి ప్రాణాల మీదకు తెచ్చుకుంటు-న్నారు. వీటిని ప్రమోట్ చేసిన ప్రముఖులు ప్రస్తుతం దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు. ఈక్రమంలోనే ఆన్‌లైన్




బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ.. 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకువచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో దీనికి ఆమోదం లభించిందని అధికార వర్గాలు తెలిపాయి. దీన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. దీంతో ఇక ఆన్‌లైన్ జూదానికి తెరపడనుంది.

# ఢిల్లీ లో అనూహ్య ఘటన

- సిఎంకు వినతిపత్రం ఇచ్చినట్లే ఇచ్చి దాడి
- సిఎం రేఖాగుప్తా చెంపపై కొట్టినయువకుడు
- దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సిఎం అతిషి

న్యూఢిల్లీ,ఆగస్ట్20(పద్మక్రాంతి):



ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ యువకుడు దాడి చేశాడు. బుధవారం ఉదయం సివిల్ లై-న్స్‌లోని సిఎం అధికారిక నివాసంలో జరిగిన జన్ సున్వై కార్యక్రమంలో ఈ ఘటన జరిగినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వర్గాలు తెలిపాయి. నిందితుడిని సంఘటనా స్థలం నుండి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడు మొదట ముఖ్యమంత్రికి ఫిర్యాదుగా ఒక పత్రాన్ని అందజేసి, ఆపై ఆమెపై దాడి చేసినట్లు- బిజెపి నాయకుడు ఒకరు తెలిపారు. సిఎం రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఢిల్లీ బిజెపి అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా తీవ్రంగా ఖండించారు. ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్ కూడా ఈ దాడిని ఖండించారు. ఈ సంఘటనను దురదృష్టకరం అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి మొత్తం ఢిల్లీకి నాయకత్వం వహిస్తున్నారని ఆయన అన్నారు. ఢిల్లీ సిఎం భద్రతను కూడా యాదవ్ ప్రశ్నించారు. ఈ సంఘటన మహిళల భద్రతను కూడా బహిర్గతం చేస్తుంది. ఢిల్లీ సిఎం సురక్షితంగా లేకపోతే, ఒక సామాన్యుడు లేదా సాధారణ మహిళ ఎలా సురక్షితంగా ఉంటారు? అని దేవేందర్ యాదవ్ వ్యాఖ్యానించారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకురాలు అతిషి బుధవారం ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడిని ఖండించారు. ఈ మేరకు ఆమె ఎక్స్ లో పోస్టు చేశారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటు- లేదని అతిషి అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాపై జరిగిన దాడి అత్యంత ఖండించదగినది. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలు, నిరసనలకు చోటు ఉంటుంది. కానీ హింసకు చోటు లేదు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. ముఖ్యమంత్రి పూర్తిగా సురక్షితంగా ఉన్నారని ఆశిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

# ఢిల్లీ సిఎంపై దాడి కేసు

## రాజ్‌కోట్‌కుచెందిన వ్యక్తిగా గుర్తింపు

న్యూఢిల్లీ,ఆగస్ట్20(పద్మక్రాంతి):



ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై ఓ వ్యక్తి దాడి చేయడం సంచలనం రేపింది. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు అతడిని గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన రాజేశ్ భాయ్ ఖిమ్జీ భాయ్ సకారియాగా (41) గుర్తించారు. గుజరాత్‌లోనూ అతడిపై దర్యాప్తు ముమ్మరం చేసిన అధికారులు దాడికి గల కారణాలు తెలుసుకొనే పనిలో పడ్డారు. ఈసందర్భంగా అతడి కుటుంబసభ్యులను విచారిస్తున్నారు. ముఖ్యమంత్రిపై సకారియా ఎందుకు దాడి చేశాడనే విషయంపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. నిందితుడి బంధువు జైల్లో ఉన్నాడని, అతడిని విడుదల చేయాలని సీఎంకు విజ్ఞప్తి చేసేందుకు ముఖ్యమంత్రి అధికారిక నివాసానికి వచ్చినట్లు- వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన వ్యవహారం ప్రస్తుతం కోర్టులో పెండింగులో ఉందని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. అయితే, వీటిని పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది.మరోవైపు గుజరాత్‌లో నిందితుడి తల్లిని ప్రశ్నించిన అధికారులు, ఆమె నుంచి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. కుమారుడు ఢిల్లీ సీఎంను కలిసేందుకు వెళ్లిన విషయం తనకు తెలియదని ఆమె చెప్పినట్లు- సమాచారం. అతడు జంతు ప్రేమికుడని, ఇటీవల వీధి శునకాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో అసంతృప్తిగా ఉన్నాడని పేర్కొన్నట్లు- తెలుస్తోంది. అయితే, అతడి మానసిక పరిస్థితి బాగా లేదని, గతంలోనూ ఓసారి ఢిల్లీకి వెళ్లి వచ్చాడని పోలీసులకు వివరించినట్లు సమాచారం. ఇదిలాఉంటే, ఢిల్లీ సివిల్ లైన్స్‌లోని సీఎం అధికారిక నివాసంలో బుధవారం ఉదయం 'జన్ సున్‌వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై రాజ్‌కోట్ వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. కొన్ని పేపర్లను సీఎంకు అందించిన తర్వాత అతడు గట్టిగా అరుస్తూ సీఎంపై దాడి చేసినట్లు- ప్రత్యక్ష సాక్షులు మీడియాకు వెల్లడించారు. ఈ ఘటనను భాజపా సహా విపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

# ప్రతీ పేద కుటుంబానికి సొంతిల్లు

మొదటి పేజీ తరువాయి



అమరావతి,ఆగష్టు20(పద్మక్రాంతి): రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబానికి సొంతిల్లు ఉండాలని... ఇందుకోసం తలపెట్టిన గృహనిర్మాణ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి 10 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలనే లక్ష్యాన్ని నిర్దేశిరచిన ముఖ్యమంత్రి... వీటిలో 3 లక్షల ఇళ్లకు వచ్చే నెలలో గృహ ప్రవేశాలు జరగాలని స్పష్టం చేశారు. సంక్రాంతి కల్లా మరో 2 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇళ్ల నిర్మాణం.. ప్రస్తుతం ఉన్న పరిస్థితి.. టిడ్కో ఇళ్లకు సంబంధించి సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు... రాష్ట్రంలో ఇంకా ఇళ్లులేని పేద కుటుంబాలను గుర్తించి జాబితా రూపొందించాలని ఆదేశించారు. దీనిపై 15 రోజుల్లోగా సర్వే పూర్తి చేయాలన్నారు. పట్టణాల్లో 2 సెంట్లు-, గ్రామాల్లో 3 సెంట్లు పేద కుటుంబాలకు ఇస్తామన్న హామీ మేరకు అవ-సరమైన స్థలాలను గుర్తించాలన్నారు. పెద్ద కుటుంబాలకు ఉమ్మడి ఇళ్లు నిర్మించే యోచన చేయాలన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ పూర్తి చేసేందుకు విడతల వారీగా నిధులు ఇవ్వాలని చెప్పారు. సంక్రాంతి కి 1 లక్షా 83 వేల టిడ్కో ఇళ్లు అందుబాటులో కి తెస్తామన్నారు మంత్రి నారాయణ. రాష్ట్రానికి పీఎంఏవై అర్బన్... బీఎల్సీ, పీఎంఏవై గ్రామీణ. ప్రాంతాల ఇళ్లు... పీఎం జన్మాన్ కింద మొత్తం 18 లక్షల 59 వేల 504 ఇళ్లు మంజూరు కాగా, వీటిలో ఇప్పటికి 9 లక్షల 51,వేల 351 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. ఈ ఏడాది కాలంలోనే 2 లక్షల 81 వేల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. వచ్చే నెలలో ఇంకో 19 వేల ఇళ్లు అందుబాటులోకి వస్తాయి. ఈ ఏడాది కాలంలో గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2,013.50 కోట్లు- ఖర్చు చేసింది. రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఇళ్ల నిర్మాణం పూ-ర్తయిన మొత్తం 4,305 లేఅవుట్లలో... రహదారులు, డ్రైనేజీలు తదితర మౌలికవసతుల కోసం రూ.3,296.58 కోట్ల వ్యయం కానుంది. కుప్పం నియోజకవర్గంలో 4,647 మంది గృహ నిర్మాణ లబ్దిదారులకు రూ.16.37 కోట్లు-చెల్లించగా, రాష్ట్రంలోని 2,73,709 మంది లబ్దిదారులకు రూ.919.29 కోట్లు- త్వరలో చెల్లించనుంది. పీఎం జన్మాన్ కింద నిర్మించిన 15,753 ఇళ్లకు రూ.100 కోట్లు-, పీఎంఏవై గ్రామీణ్ కింద నిర్మించిన 15,582 ఇళ్లకు రూ.75 కోట్ల నిధులు మంజూరు చేయనుంది. మరోవైపు పీఎంఏవై అర్బన్ కింద ఇళ్లు మంజూరైనప్పటికీ 1,84,510 మంది లబ్దిదారులు ఇంకా గృహ నిర్మాణం చేపట్టలేదని అధికారులు ముఖ్యమంత్రికి వెల్లడించారు. 2018లో 104 పట్టణ స్థానిక సంస్థల్లో 4,54,706 టిడ్కో ఇళ్లకు -టె-ండర్లు పిలవగా, వీటిలో ప్రస్తుతం 1,77,546 ఇళ్లు పూర్తయ్యాయి. వీటిలో 300 చ.అ. విస్తీర్ణం కలిగిన 45,848 ఇళ్లు, 365 చ.అ. విస్తీర్ణం ఉన్న 12,550 ఇళ్లు, 430 చ.అ. విస్తీర్ణం ఉన్న 25,172 ఇళ్లు... మె-ుత్తం 83,570 ఇళ్లను లబ్దిదారులకు ప్రభుత్వం అందించింది. మరో 84,094 టిడ్కో ఇళ్ల నిర్మాణం తుది దశకు చేరింది...గృహ నిర్మాణశాఖ రాష్ట్ర వ్యాప్తంగా సర్వే చేసిందని, ఆరు లక్షల మందికి గృహ అవసరాలున్నట్టు-గుర్తించామని మంత్రి పార్ధసారథి తెలిపారు. గృహనిర్మాణ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం మంత్రులు పార్ధసారథి, నారాయణ మీడియాతో మాట్లాడారు. ఎంత మందికి ఇళ్లు కావాలనేదానిపై 15 రోజుల్లో సర్వే చేస్తాం. ఎన్టీఆర్ హౌసింగ్ కింద గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బిల్లులు ఇవ్వాలని సీఎం ఆదేశించారు. హౌసింగ్, టిడ్కో కలిపి 2లక్షల ఇళ్లు సంక్రాంతికి ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.. పీఎంఏవై కింద మిగిలిన 5లక్షల ఇళ్లను రెండో ఏడాది పూర్తి చేసేలా చర్యలు చేపడతాం. రెండేళ్లలో మొత్తం 9లక్షల ఇళ్లు పూర్తి చేసేలా హౌసింగ్ విభాగం చర్యలు తీసుకుంటుంది. గత ప్రభుత్వం రూ.2,900 కోట్ల కేంద్రం నిధులను మళ్లించింది. అప్పటి ఆర్ధిక అవకతవకలను సీఎం దృష్టికి తీసుకెళ్లాం. గత ప్రభుత్వం తప్పిదం కారణంగా లబ్ధిదారులు చెల్లించాల్సిన ఈఎంఐలు రూ.140 కోట్లను సీఎం ఆదేశాల మేరకు ఈ ప్రభుత్వం చెల్లించిందని మంత్రులు వివరించారు.

# హైదరాబాద్ అభివృద్ధికి ఎందరో కృషి

మొదటి పేజీ తరువాయి






400 ఏళ్ల చరిత్ర ఉన్న నగరంలో నిర్మించారు.. మాదాపూర్, కొండాపూర్, వట్టి నాగులపల్లి వరకు అభివృద్ధి చేసేందుకు వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు- పలువురు ముఖ్యమంత్రులు కృషి చేశారు.. ప్రపంచంలోని 500కు పైగా కంపెనీలు ఇక్కడే ఉన్నాయి.. మరోవైపు, చిన్న చిన్న వర్షాలకే హైదరాబాద్ నగరం మునిగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన చేస్తామంటే కొందరు వద్దని అంటున్నారు.. ఈ నగరాన్ని ఇలాగే వదిలేద్దామా.. ప్రపంచానికి ఆదర్శంగా హైదరాబాద్ ను నిలుపుకుందామా? అని ప్రశ్నించారు. ప్రపంచం ఆశిస్తున్న స్థాయిలో హైదరాబాద్ కు ఇంకా డెవలప్‌మెంట్ చేయాల్సి ఉంది.. మనం న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో పోటీ- పడాలి.. చిత్తశుద్ధితో సాధిస్తే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. కాబట్టి, వరిజిబాల్ సిటీ-ని గోల్డెన్ సిటీ- చేయాలంటే మూసీ ప్రక్షాళన చేసి తీరాలి.. మనకు నదుల ప్రక్షాళన అవసరం.. గంగా, యమున, సబర్మతి నదులను ఆయా రాష్ట్రాలు ప్రక్షాళన చేశాయి.. మనం కూడా మూసీని ప్రక్షాళన చేసుకోవాలన్నారు. పేదల కోసం స్థలాలు వెతకమని మంత్రులకు చెబుతున్నా.. వారికి ఇల్లు కట్టి ఇద్దాం.. సొంత ఇల్లు కళ నె-రవేరాలంటే నగరం విస్తరించాలి.. మూసీ విస్తరించాలి.. రాత్రుళ్ళు అక్కడ బిజినెస్ నడవాలి.. నైట్ ఎకానమిని మూసీలో సృష్టించాలని రేవంత్ రెడ్డి సూచించారు. అయితే, గత ముఖ్యమంత్రుల దూరదృష్టితో హైదరాబాద్ కి అనేక అంతర్జాతీయ కంపెనీలు వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. ఇప్పుడు అమెరికాలోని సిలికాన్ వ్యాలీని శాసిస్తున్నాం.. మన వాళ్ళు ఒక్క రోజు పని చేయకపోతే అమెరికా కుప్పకూలిపోతుంది. కాగా, తెలంగాణ రైజింగ్ 2047 అంటు-న్నాం.. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ ఎదగాలని చెప్పుకొచ్చారు. ఇక, సంవత్సరానికి 15 వేల కోట్ల ఆదాయం ఇచ్చే రిజిస్ట్రేషన్ శాఖ బంగారు గుడ్డు పెట్టె- బాతు.. లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టి రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెడుతున్న వారిని దొంగలుగా చూస్తున్నారు.. నేరం చేసే వాళ్ళ మాదిరిగా రిజిస్ట్రేషన్ కు వచ్చే వాళ్ళను చూసే పరిస్థితి మారాలని సీఎం సూచించారు. అన్ని వసతులు ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉంటాయని రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ప్రభుత్వం మీది.. మీకు వసతులు కల్పించడం వల్ల మంచి పేరు వస్తుంది.. 144 సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు- చేస్తున్నాం.. విదేశాల్లో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు మంచి పేరు ఉంది.. అన్ని ప్రభుత్వ శాఖలను ప్రక్షాళన చేయాలి.. 2034లో ప్రపంచం హైదరాబాద్ ను ఫ్యూచర్ సిటీగా చూడడానికి రావాలి.. అన్ని విభాగాలు అక్కడి నుంచే పని చేయాలని వెల్లడించారు. ఇక, జూన్ 2వ తేదీ లోపు 11 ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలు పూర్తి చేయాలి.. కేవలం 8 నెలల్లోనే అపర్ణ కన్స్ట్రక్షన్ వారు ఇంటిగ్రే-టె-డ్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీసు నిర్మాణం పూర్తి చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు.

# యూరియా కొరత తీర్చండి

మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డి?. అన్నీ ఎగ్గొట్టడం తప్ప.. రేవంత్ రెడ్డి ఇచ్చింది ఏమిటి?. కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగారు. రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తున్నారు. ఏ ఎన్నికలు పెట్టినా కాంగ్రెస్‌కు ఆ చేతులే గుణపాఠం చెబుతాయి. అందాల పోటీ-లకు మీటింగ్‌లు పెట్టావు కానీ రైతుల కోసం ఎందుకు మీటింగ్‌లు పెట్టడం లేదు. రేవంత్ రెడ్డి చేతగాని ముఖ్యమంత్రి. బడే భాయ్ చోట భాయ్ కలిసి రైతులకు ఏం న్యాయం చేశారు. రైతులకి యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు. 51సార్లు ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డికి రైతులకు యూరియా ఇచ్చే దమ్ములేదు, ముందుచూపు లేదు. రాష్టంలో రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ పాలన తెచ్చారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం. వెంటనే రైతులకు యూరియా అందించాలి. లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం అని హెచ్చరించారు.

# ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధాకృష్ణన్ నామినేషన్

సమర్పించారు. నామినేషన్ పక్రియలో భాగంగా నాలుగు సెట్ల పేపర్లు దాఖలు చేశారు. తొలి సెట్‌కు చీఫ్ ప్రపోజర్‌గా ప్రధాని ఉన్నారు. నామినేషన్ పత్రాల దాఖలుకు ముందు సీపీ రాధాకృష్ణన్ ప్రేరణా స్థల్ వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. నామినేషన్ పత్రాల దాఖలు అనంతరం సీపీ రాధాకృష్ణన్ విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేసారు. నామినేషన్ పత్రాల దాఖలుకు మంత్రులు, ఎన్డీయే నేతలతో కలిసి వెళ్లామని, ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ వన్నెతెస్తారని, దేశం మరింత ప్రగతి పథంలోకి వెళ్తుందని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నికల జరగనుండగా, విపక్ష అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నిలిపారు. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సీపీ రాధాకృష్ణన్‌ను టీడీపీ ఎంపీలు అభినందించారు. ఆయన నామినేషన్ పత్రాలపై కేంద్ర మంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, తెన్నేటి కృష్ణప్రసాద్ సంతకాలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్‌కే తాము మద్దతిసా-_మని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మూడ్రోజుల క్రితమే తమ పార్టీ అధినేత జగన్‌కు ఫోన్ చేసి మద్దతు కోరారని.. జగన్ ఆ మేరకు హామీ ఇచ్చారని తెలిపారు. ఒకసారి హామీ ఇచ్చిన తర్వాత తమ వైఖరి మార్చుకోబోమని స్పష్టంచేశారు.

# తీవ్ర నేరారోపణలు ఎదుర్కొనే వారికి పదవీగండం

ఆందోళన చేశారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆందోళన చేశారు. నేరారోపణలు ఎదుర్కొంటూ అరెస్టయి వరుసగా 30 రోజుల పాటు- జైల్లో ఉంటే ప్రధాని మంత్రి దగ్గర్నుంచి ముఖ్యమంత్రిని, మంత్రులను తమ పదవుల నుంచి తొలగించే మూడు కీలక బిల్లులను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఈ బిల్లులను ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లులు రాజ్యాంగ స్ఫూర్తికి, సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టే సమ-యంలో అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. కొంత మంది ప్రతిపక్ష ఎంపీలు ఆ బిల్లు ప్రతులను చింపేసి అమిత్ షా వైపు విసిరేశారు. వెల్‌లోకి దూసుకెళ్లి నినాదాలు చేశారు. గుజరాత్ హోం మంత్రిగా ఉండగా అమిత్ షా కూడా అరెస్ట్ అయ్యారని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ విమర్శించారు. ఆ విమర్శను అమిత్ షా ఖండించారు. అరెస్ట్‌కు ముందే తాను తన పదవికి రాజీనామా చేశానని తెలిపారు. కోర్టు నిర్దోషిగా ప్రకటించిన తర్వాతే తిరిగి ప్రభుత్వంలో చేరానని స్పష్టం చేశారు.ఈ బిల్లు ఆమోదం పొందితే నేర చరిత్ర ఉన్న నేతలకు కష్టకాలం మొదలైనట్టే. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి 30 రోజుల పాటు- జైలు జీవితం గడిపితే ప్రధాన మంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు వీలు కల్పిస్తుంది. కనీసం ఐదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, 30 రోజులు జైలు జీవితం గడిపిన వ్యక్తి 31వ రోజు వారి పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. తీవ్ర గందరగోళం మధ్య లోక్‌సభ వాయిదా పడింది.

# ఫలించిన తెలంగాణ ఎంపిల పోరాటం

మొదటి పేజీ తరువాయి



మెంట్ ప్రారంభం కానుంది. ఈ వారంలో మరో మూడు షిప్‌మెంట్‌ల ద్వారా యూరియా సరఫరాకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు ఆదేశాలు జారి చేసింది. రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ ఎంపీలు ఆందోళనలకు దిగారు. దీంతో తెలంగాణ రైతాంగం యూరియా కోసం పడుతున్న కష్టాలు దేశానికి తెలిసింది. దీంతో కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రిత్వ శాఖ స్పందించింది. కేంద్రం తెలంగాణకు భారీగా యూరియా సరఫరా చేయడంపై రాష్ట్ర ఎంపీలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. ప్రతి పక్ష పార్టీలు రాజకీయ స్వార్థం కోసం చేసే కుట్రలపై ఆలోచన చేయాలంటూ రైతాంగానికి ఆయన కీలక సూచన చేశారు. తెలంగాణకు కేటాయించిన యూరియా సకాలంలో సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వం వివక్ష కారణంగానే రైతులకు ఇబ్బందులు ఏర్పాడ్డాయని తెలిపారు. తెలంగాణ రైతుల శ్రేయస్సు కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటు-ందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. తెలంగాణలో రైతులకు యూరియా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు యూరియా సరఫరా చేయకుండా కేంద్రంలోని మోదీ సర్కార్ మీనమేషాలు లెక్కిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంలోని అగ్రనేతలు ఆరోపించారు. అంతేకాకుండా.. బీజేపీ యేతర పాలిత రాష్ట్రలపై మోదీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందంటూ వారు మండిపడ్డారు. యూరియా కొరతపై దేశ రాజధాని ఢిల్లీ సాక్షిగా నిలదీయాలంటూ పార్టీ ఎంపీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సూచించిన సంగతి తెలిసిందే.

# కూకట్‌పల్లిలో ఎకరా 70 కోట్లు పలికిన ధర

- 7.8 ఎకరాల భూమిని దక్కించుకున్న గోద్రెజ్
- హౌసింగ్ బోర్డుకు రూ 547 కోట్ల మేర ఆదాయం

హైదరాబాద్,ఆగష్టు20(పద్మక్రాంతి): హైదరాబాద్ పరిసరాల్లో రియల్ ఎస్టేట్ రంగానికి మరింత ఉత్తేజం కల్గించేలా , ఈరంగంలో పెట్టుబడులు పెట్టడానికి అనేక సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. ప్రతిష్టాత్మకమైన గోద్రేజ్ ప్రాపర్టీస్, అరబిందో రియాల్టీ, ప్రెస్టీజ్ ఎస్టేట్స్ , అశోక బిల్డర్ సంస్థలు కూకట్ పల్లి హౌజింగ్ బోర్డు కాలనీ లో 7.8 ఎకరాల విస్తీర్ణంలోని భూమిని కొనుగోలు చేయడానికి పోటీ పడ్డాయి. హౌజింగ్ బోర్డు బుధవారం నాడు పారదర్శకంగా ఈ -వేలం ద్వారా ఈ భూములను విక్రయించింది. ఈ భూమిని ఎకరం రూ.70 కోట్ల ధరతో ఈ భూములను గోద్రేజ్ సంస్థ ముందుకు కొనుగోలు చేసింది. గోద్రేజ్ సంస్థ ప్రవేశం ద్వారా హైదరాబాద్ పరిసరాల్లో రియల్టీ రంగం మంచి జోరందుకుని, పురోభివృద్ధి సాధించేందుకు దోహదపడుతుందని అంటున్నారు. హై-టె-క్ సిటికి సమీపంలో ఉన్న ఈ ప్రాంతంలో ఇప్పటికే అనేక సంస్థలకు చెందిన బహుళ అంతస్థుల భవనాలు ఉండగా, తాజాగా గోద్రేజ్ ఆధ్వర్యంలో మరో ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు రానున్నది. కూకట్ పల్లిలోని 7.80 ఎకరాల భూములను ఈ-వేలం ద్వారా విక్రయించడానికి హౌసింగ్ బోర్డు గత నెలలో నోటిఫికేషన్ ఇచ్చింది. బుధవారం నాడు ఆన్ లైన్ పారదర్శకంగా నిర్వహించిన వేలం పాటలో దేశ వ్యాప్తంగా పేరుగాంచిన గోద్రేజ్ ప్రాపర్టీస్, అరబిందో, ప్రెస్టీజ్ అశోకా బిల్డర్స్ సంస్థలు పాల్గొన్నాయని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ వి.పి. గౌతం తెలిపారు. సుమారు మూడున్నర గంటల పాటు- నిర్వహించిన ఈ వేలం పాటలో ఎకరాకు రూ .40 కోట్లు- కనీస ధరగా నిర్ణయించగా, బిడ్డర్లు 46 సార్లు ధరను పెంచుతూ వేలంలో పాల్గొన్నారు. ఈ వేలం పాటలో ఇందులో గోద్రేజ్ సంస్థ అత్యధికంగా ఎకరానికి 70 కోట్లు-చెల్లించడానికి ముందుకు వచ్చి భూములను దక్కించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ భూముల విక్రయం ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ 547 కోట్ల మేర ఆదాయం సమకూరింది. ఇలా భూముల విక్రయాల ద్వారా వచ్చిన ఆదాయాన్ని పేద, మధ్య తరగతి వర్గాలకు ప్రయోజనం కల్గించే గృహ నిర్మాణ పథకాలకు వినియోగించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ కు చెందిన టౌన్ షిప్ లలో అసంపూర్తిగా ఉన్న బహుళ అంతస్థుల భవనాల (3 టవర్లు) విక్రయం ద్వారా ప్రభుత్వానికి 70.11 కోట్ల ఆదాయం వచ్చింది. నగర శివార్లలోని పోచారం టౌన్ షిప్ లో మొత్తం 194 ఫ్లాట్లు- ఉన్న రెండు టవర్లను (112 ఫ్లాట్లు-, 72 ఫ్లాట్లు-), గాజుల రామారం లోని 112 ఫ్లాట్ లు ఉన్న ఒక టవర్ ను బుధవారం నాడు లాటరీ ద్వారా కేటాయించారు. పోచారంలోని నిర్మాణాలకు చదరపు అడుగుకు రూ 1650/ధరను, గాజులరామారంలోని వాటికి రూ 1995 /ను నిర్ణయించారు. ఇందులో భాగంగా పోచారంలో 72 ఫ్లాట్లతో అసంపూర్తిగా ఉన్న టవర్ ను ఎన్ టి పి సి ఎంఎ÷-లాయిస్ అసోసియేషన్ కు రూ.13.78 కోట్లకు, 122 ఫ్లాట్లు- ఉన్న మరో టవర్ ను గాయత్రీ ఎడ్యుకేషన్ అండ్ కల్చరల్ ట్రస్టు వారికి రూ30 కోట్ల మొత్తానికి లాటరీ ద్వారా కేటాయించారు. అలాగే గాజులరామారం లోని 112 ఫ్లాట్లతో అసంపూర్తిగా ఉన్న టవర్ ను ఎఫ్ సి ఐ ఎంప్లాయిస్ అసోసియేషన్ వారికి రూ. 26.33 కోట్ల మొత్తానికి కేటాయించారు.

# కంచె ఐలయ్యను ఎందుకు పోటీకి పెట్టలేదు

కూటమికి మద్దతు ఇస్తామన్నారు.

బీఆర్ఎస్ అనేది సర్వస్వతంత్రమైన పార్టీ. మాకు ఢిల్లీలో ఎవరూ బాస్‌లు లేరు. మాకు ఢిల్లీలో మాకు ఏ బాస్ లేదు.మాకు ఢిల్లీలో ఆజ్ఞపించే, ఆదేశించేవారు ఎవరూ లేరు. మా పార్టీని ఇప్పటి వరకు సంప్రదించలేదు. సెప్టెంబర్ 9న ఎన్నిక కాబట్టి.. కూర్చొని ఆలోచించి.. ఎన్నికల తేదీ నాటికి మా వైఖరిని ప్రకటిస్తాం అన్నారు. మేం తెలంగాణ ప్రజలకు మూడ్‌కు అనుగుణంగా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు, ప్రయోజనాలకు అనుగుణంగా ఏ నిర్ణయమైనా తీసుకుంటాం. ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రేవంత్‌రెడ్డి పెట్టిన వ్యక్తి అయితే తాము వ్యతిరేకిస్తాం. కాంగ్రెస్ అనే చిల్లర పార్టీ, థర్డ్ క్లాస్ పార్టీ ఇవాళ రాష్ట్రంలో ప్రజలను ఎంత అరిగోస పుచ్చుకుంటున్నదో రాష్ట్ర ప్రజలకు తెలుసు. అలాంటి థర్డ్ క్లాస్ ముఖ్యమంత్రి.. థర్డ్ క్లాస్ పార్టీ పెట్టిన అభ్యర్థిని మేం సమర్థిస్తామని మీరెలా అనుకుంటారని అంటూ పరోక్షంగా ఇండియా కూటమి అభ్యర్థిని వ్యతిరేకిస్తామని సూచన చేశారు. బీసీల విషయంలో మా పార్టీ చిత్తశుద్ధితో ఉన్నది. బలహీన వర్గాల విషయంలో ఢిల్లీ వరకు కొట్లాడుతాం. మరి బీసీని అభ్యర్థిగా ఎందుకు పెట్టలేదు. అంత ప్రేమ ఉన్నప్పుడు బీసీ అభ్యర్థిని పెట్టలేదు. తెలంగాణ నుంచి బీసీ అభ్యర్థి దొరకలేదా? కంచ ఐలయ్యను పెట్టాల్సిందని అన్నారు. బీసీలపై ప్రేమ మాత్రం నోట్లోనే ఉంటది. ఎన్నికల్లో నిలబెట్టే సరికి బీసీలు కనిపించరు మీకు. మీ మాటలు మేం నమ్మాలి.. మీ వెనుకలా నిలబడాలి. మీరేమైనా మెర్బాని చేస్తున్నారా మాకు. మాది స్వతంత్రమైనా పార్టీ. ఎన్డీఏ, ఇండియాలో లేము. మోదీ మా బాస్ కాదు.. రాహుల్ మా బాస్ కాదు. తెలంగాణ ప్రజలు మా బాస్‌లు. వారి ఆలోచన, అభిప్రాయానికి అనుగుణంగా మా నిర్ణయం ఉంటుంది. కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే. తెలంగాణను ఇద్దరూ ముంచినవారే. 11 ఏళ్లు బీజేపీ ఏం చేయలేదు. 20 నెలలుగా కాంగ్రెస్ ఏమీ చేయలేదు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదు. ఆ ఇద్దరు అభ్యర్థులను సీరియస్‌గా తీసుకోవాల్సిన ఆలోచన ఉంటుందని వ్యక్తిగతంగా నేను అనుకోను. కానీ, నా అభిప్రాయం పార్టీ అభి-ప్రాయం కాదు. పార్టీగా కూర్చొని ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇన్‌చార్జీలు, రాష్ట్ర కమిటీ-.. అవసరమైతే కేసీఆర్‌తో అభిప్రాయాలు చెప్పి పార్టీగా ఒక నిర్ణయం తీసుకుంటాం. వ్యక్తిగతంగా మాత్రం కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. రెండు తెలంగాణకు పనికివచ్చే పార్టీలు కాదు. రెండు ఢిల్లీ పార్టీలే, వాటిని పట్టించుకోవాల్సిన, వాటి రాజకీయం కోసం ఆలోచించాల్సిన అవసరం లేదనేది వ్యక్తిగతంగా నా అభి-ప్రాయం అన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# దేశ అభ్యున్నతిలో "రాజీవ్ గాంధీ" సేవలు చిరస్మరణీయం





- బోడుప్పల్లో ఘనంగా "రాజీవ్ గాంధీ జయంతి"
- నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

**మేడిపల్లి,ఆగస్టు 20,పద్మక్రాంతి:**

బోడుప్పల్ నగరపాలక సంస్థ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని,స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,సీనియర్ నాయకులు డాక్టర్ రాపోలు రాములు, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, భూక్య సుమన్,రాసాల వెంకటేష్ యాదవ్,బొమ్మక్ కళ్యాణ్,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా, ఉపాధ్యక్షుడు చింతల శ్రీనివాస్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్ రెడ్డి,పార్టీ నాయకులు పులకండ్ల జంగారెడ్డి,బొమ్మకు రమేష్,గుర్రాల వెంకటేష్ యాదవ్, తోటకూరి రవీందర్ యాదవ్, శ్రీరాముల జ్ఞానేశ్వర్,ఆసర్ల బీరప్ప,మేకల శ్రీనివాస్ గౌడ్, బోడుప్పల్ మహిళా అధ్యక్షురాలు సమత యాదవ్ ఇతర మహిళ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వేశ్వరయ కళాశాలలో ఘనంగా ఓరియంటేషన్ డే





**పద్మక్రాంతి, ఆగస్టు 20(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటి పరిధిలో ఎం పి పటేల్ గూడ సమీపంలోని విశ్వేశ్వరయ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం "ఓరియంటేషన్ డే" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జె ఎన్ టియు హెచ్ ప్రిన్సిపాల్ డా. ఎ.జయలక్ష్మి హాజరై,మాట్లాడుతూ.. విశ్వేశ్వరయ కళాశాలలో అన్ని సదుపాయాలు,ల్యాబ్లు, అనుభవం గల ఫ్యాకల్టీ టీచర్స్ ఉన్నారని అన్నారు. అనంతరం కళాశాల చైర్మన్ మాట్లాడుతూ.. విజ్ఞాన దాయక,సృజనాత్మక విద్యా భోదనలకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ప్రిన్సిపాల్ డా.రమేష్ మాట్లాడుతూ.. కళాశాలలో చదివే విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యా ను ఆదించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్. కస్పా లక్ష్మీ నారాయణ, వైస్ చైర్మన్ డా.కె. సుధాకర్, సెక్రెటరీ ఎ .శ్రీధర్ రెడ్డి, ట్రెజరర్, బి.రాములు, డైరెక్టర్స్ శ్రీనివాసరావు, శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపాల్ డా.రమేష్,ప్రొఫెసర్స్,అధ్యాపకులు,విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శ్రేయస్సు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషీ చేస్తుంది





- పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క
- తెలంగాణ లో మొట్టమొదటి మహిళా పోలీస్ అధికారుల రాష్ట్ర స్థాయి సదస్సు ప్రారంభించిన సీతక్క

**పద్మక్రాంతి ఆగస్టు 20 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**

మహిళా శ్రేయస్సు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషీ చేస్తుందని తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా సంక్షేమం అండ్ శిశు అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో మొట్టమొదటి మహిళా పోలీసు అధికారుల రాష్ట్ర సా- ్థయి సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ అనసూయ సీతక్క హాజరై ప్రారంభించారు. ముందుగా తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ ఐపీఎస్ ఈ మొదటి మహిళా పోలీస్ అధికారుల రాష్ట్ర స్థాయి సదస్సు లక్ష్యాలను, సదస్సులో చర్చించే ముఖ్య అంశాలను మంత్రికి వివరించారు. మూడు రోజులపాటు కొనసాగే ఈ రాష్ట్ర స్థాయి సదస్సులో కానిస్టేబుల్ నుంచి డీజీపీ స్థాయి అధికారులు అందరూ ఐదు గ్రూపులుగా చర్చించి ఒక నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేస్తారని అభిలాష బిస్త్ తెలిపారు. సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ......మహిళా అధికారులందరూ అంకితభావం, క్రమశిక్షణ మరియు గౌరవంతో పనిచేయాలని కోరారు. ఈ సదస్సులో పాల్గొన్న మహిళ అధికారులకు మీరంతా ధైర్యం, నిబద్ధతతో పనిచేస్తూ పరిస్థితులకు అనుగుణంగా మార్పు జరగాలని ఆమె కోరారు. ఈ సదస్సులో మీ సమస్యలపై చర్చించి మంచి సూచనలను రూపొందించాలని ఆమె కోరారు. మహిళా అధికారుల సంఖ్య పెరుగుతున్నందున గర్వపడుతున్నామని మహిళా శిశు సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని,గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళ పోలీస్ అధికారులకు పూర్తి ప్రోత్సహం అందిస్తామని, భవిష్యత్తులో మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉ ందని మహిళా పోలీస్ అధికారుల శిక్షణ భద్రత మరియు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెడతామని ఆమె తెలిపారు.మహిళా పోలీసుల సమస్యల కోసం డీజీపీ ప్రత్యేకమైన ఒక సెల్ ను ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆమె సూచించారు. మహిళా పోలీసుల కోసం తమిళనాడు ఇతర రాష్ట్రాల తరహా మహిళా అధికారులకు ప్రత్యేకమైన సౌకర్యాలు కల్పించిన విధంగా వాటిని స్టడీ చేసేందుకు ఒక టీంను ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. ఇంకా మహిళ అధికారుల ఆరోగ్యం కోసం మరియు మానసిక ఒత్తిడిని తగ్గించే విధంగా కౌన్సిలింగ్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని సీతక్క కోరారు. ముఖ్యంగా మహిళా పోలీస్ అధికారులే పోలీస్ స్టేషన్లో బాధితులుగా మారవద్దని ఆమె సూచించారు. ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 90 పోలీస్ స్టేషన్లు, ఇతర యూనిఫామ్ డిపార్ట్మెంట్స్ అయిన జైలు శాఖ అటవీ శాఖల నుంచి దాదాపు 400 మంది మహిళా పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సదస్సులో మంత్రి సీతక్కను అకాడమీ డైరెక్టర్ మరియు ఇతర సీనియర్ అధికారులు శాలువాతో ఘనంగా సత్కరించి మెమొంటోను అందజేశారు. మధ్యప్రదేశ్ రాష్ట్ర నుండి హాజరైన డిఐజి వినీత్ ను స్వాతి లక్రా ఐపీఎస్, అడిషనల్ డీజీ బాలనాగదేవి ఐపీఎస్, అడిషనల్ డీజీ చారు చిన్హా ఐపీఎస్, అడిషనల్ డీజీలను మెమొంటోలతో అకాడమీ డైరెక్టర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారుల గురించి మరియు ముఖ్య అతిథి గురించి అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ జి. కవిత స్ఫూర్తిదాయకమైన పరిచయ కార్యక్రమం, డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ రాష్ట్ర స్థాయి సదస్సులో పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ ఐపీఎస్, స్వాతి లక్రా ఐపీఎస్, అడిషనల్ డీజీ బాలనాగదేవి ఐపీఎస్, అడిషనల్ డీజీ చారు సిన్హా, అడిషనల్ డీజీ రమ రాజేశ్వరి ఐపీఎస్, డిఐజి ఎస్పీ స్థాయి అధికారులు మరియు అకాడమీ ఇండోర్, ఔట్డోర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలి

**- ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు**



**పద్మక్రాంతి, ఆగస్టు20 (యాచారం):**

ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని ఇబ్రహీంపట్నం ఏసిపి రాజు అన్నారు. రాబోయే గణేష్ చతుర్థి దృష్ట్యా వినాయక చవితి పండుగ నుంచి నిమజ్జనం రోజు వరకు జరిగే గణేష్ విగ్రహ ప్రతిష్టాపన ,ఊరేగింపు, నిమజ్జనం సమయంలో చేయవలసినవి, చేయకూడని వాటి గురించి మండల పరిధిలోని సాయి శరణం గార్డెన్లో వినాయక మండపాల నిర్వాహకులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసిపి హాజరైమాట్లాడుతూ..త్వరలో జరగబోయే గణేష్ ఉత్సవాల గురించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మరియు భారతదేశ సాంస్కృతిక సాంప్ర దాయాలన్నీ కాపాడాలని అదేవిధంగా ముందు తరానికి స్ఫూర్తిదాయకంగా చేయాలన్నారు. మండపాల వద్ద తప్పనిసరిగా అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉ ంచుకోవాలన్నారు. వినాయక మండపాల వద్ద విగ్రహ ఇన్చార్జి కమిటీల ఫోన్ నెంబర్లు సేకరించాలని, మండపాల వద్ద సరైన లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని,వినాయక మండపాల వద్ద సీసీ కెమెరాలు పెట్టుకోవాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు బాధ్యత వహించాలన్నారు. వినాయక మండపాల వద్ద డీజే సౌండ్స్ విని యోగించరాదని,శాంతియుతంగా సాంప్రదాయ బద్ధంగా గణేష్ ఉత్సవాలను జరుపు కోవాలన్నారు.

మండపాల నిర్వహాకులు ఏదైనా సమస్య ఉంటే తక్షణమే స్థానిక పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాధారాణి ,ఎంపీవో శ్రీలత, సిఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్సై మధు పోలీస్ సిబ్బంది, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ ఈదమ్మ, పోచమ్మ దేవాలయాల భూమి పూజా కార్యక్రమం





**పద్మక్రాంతి ఆగస్టు 20 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి బుద్వేల్ గ్రామంలో కొలువై ఉన్న అతి పురాతనమైన శ్రీశ్రీశ్రీ ఈదమ్మ,పోచమ్మ, దేవాలయంలో శంకుస్థాపన పూజ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. అమ్మవార్ల దేవాలయ నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమాలు బుధవారం, వేద పండితులు శ్రీశ్రీశ్రీ రేవల్ల రాజుశర్మ నిర్వహించారు. ఈ మహోత్తర కార్యక్రమానికి వెసెల్ల గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత శివానంద్ రెడ్డి,దయానంద్, మైలార్దేవపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ ప్రతినిది జయప్రకాష్,మాజీ కౌన్సిలర్ డేవిడ్ దయానంద్,అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు జీ.బాబురావు,రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొరని బాల్ రాజ్,కాంగ్రెస్ పార్టీ నేతలు లలిత్ వర్రీ,రగడంపల్లి శ్రవణ్, పెండ్యాల శ్రీధర్,రజినీకాంత్ గౌడ్,దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామస్థులు చుట్టుపక్కల కాలనీలు బస్తిల వాసులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భూమి పూజ అనంతరం మహిళలు మంగళ హారతులు పట్టారు. అనంతరం దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

# ఉస్మాన్ సాగర్ జలాశయం రెండు గేట్లు ఎత్తిన అధికారులు

- హిమాయత్ సాగర్ నుంచి రెండు గేట్లు కొనసాగింపు

**పద్మక్రాంతి ఆగస్టు 20 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**



హైదరాబాదు నగరంలోని జంట జలాశయాలు నిండుకుండలా మారడంతో సంబంధిత జలమండలి అధికారులు గండిపేట మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,రెండు గేట్ల తెరచి దిగువకు నీటిని వదిలారు. గత వారం పది రోజులు క్రితమే హిమాయత్ సాగర్ జలాశయం నిండుకుండల మారడంతో ఫుల్ ట్యాంక్ లెవెల్ చేరువ కావడంతో అధికారులు 10 గేట్ల వరకు తెరిచి దిగువకు నీటిని వదిలిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం హిమాయత్ సాగర్ జలాశయం ఎఫ్ టి ఎల్ 1763.50 కాగా ప్రస్తుత నీటిమట్టం 1763 .00 చేరువ కావడంతో జలమండలి అధికారులు మూడు ఫీట్ల ఎత్తు చొప్పున రెండు గేట్లను తెరిచి దిగువకు 1600క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రస్తుతం హిమాయత్ సాగర్ 1600 క్యూసెక్కుల నీరు ఎగువ ప్రాంతాల నుంచి చేరతుడటంతో అధికారులు రెండు గేట్ల ద్వారా 1017 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ ఏడాది మొట్టమొదటిసారిగా ఉస్మాన్ సాగర్ జలాశయం కూడా బుధవారం ఎఫ్ టి ఎల్ కు 1790 ఫీట్లు కాగా ప్రస్తుతం నీటిమట్టం 1788 ఫీట్లకు చేరువ కావడంతో జలమండలి అధికారులు రెండు గేట్ల నుంచి 1200 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం1200 క్యూసెక్కుల నీరు ఎగువ నుంచి హిమాయత్ సాగర్ జలాశయంలోకి చేరుతుండడంతో 226 క్యూసెక్కుల నీటిని దిగువకు ఫీట్ల ఎత్తు వరకు రెండు గేట్లను తెరిచి అధికారులు విడుదల చేశారు.జంట జలాశయాల గేట్లు ఎత్తటంతో మూసీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు అలర్ట్ గా ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు.

# వరదలు నష్టాలపై జరిగిన సమీక్ష సమావేశం.

**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 20,(పద్మక్రాంతి ప్రతినిధి):**

ఆసిఫాబాద్ పట్టణ కేంద్రం లో కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ వెంకటేష్ దొత్రే అధ్యక్షతన వరదలపై సమీక్షా సమావేశంలో ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు , ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి , ఎమ్మెల్సీ దండే విఠల్ వివిధ శాఖల అధికార యంత్రాంగం ఈ సమావేశంలో పాల్గొన్నారు.తొలిసారిగా ఆసిఫాబాద్ కి విచ్చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు జూపల్లి కృష్ణరావు ని, ఎమ్మెల్యే కొవ లక్ష్మి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. తదుపరి వరదల నష్టాలపై జరిగిన సమీక్షా సమావేశంలో బాధితులను, రోడ్లు, బ్రిడ్జి లపై తక్షణమే పనులు మొదలు పెట్టాలని, దెబ్బతిన్న పంటలకు, రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని మంత్రి కి ఎమ్మెల్యే వినతిపత్రం అందజేశారు.ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇటీవల వచ్చిన వరదల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. ఈ నష్టం అంచనాలకు మించి ఉంది అని అన్నారు. వ్యవసాయ భూములు వరద నీటిలో మునిగిన పొలాల విస్తీర్ణాన్ని కొన్ని వందల ఎకరాలు పత్తి పంటలు పూర్తిగా నెలమట్టం అయ్యాయని, భారీ నష్టం వాటిల్లింది అని అన్నారు.

సారవంతమైన మట్టి కొట్టుకుపోయిన వివరాలను కూడా ప్రస్తావించారు. భవిష్యత్తులో వ్యవసా- యానికి ఇది ఎలా ఇబ్బందికరంగా ఉంటుందో వివరించారు. వరదల వల్ల కొట్టుకుపోయిన ప్రధాన రహదారులు, గ్రామీణ రోడ్ల గురించి వివరించారు. గ్రామాలను జిల్లా కేంద్రంతో కలిపే ప్రధాన రోడ్లు దెబ్బతినడం వల్ల రవాణా వ్యవస్థ పూర్తిగా నిలిచిపోయింది అని అన్నారు. నదులు, వాగుల మీద ఉన్న వంతెనలు కొట్టుకుపోవడం వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేసారు.

వరద ప్రవాహానికి చిన్న బ్రిడ్జిలు, రోడ్లు పూర్తిగా కొట్టుకుపోయాయి అని అన్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు బయటి ప్రపంచంతో సంబంధాలు కోల్పోయారు అని అన్నారు. వరదల వల్ల విద్యుత్ స్తంభాలు కూలిపోయి విద్యుత్ సరఫరా నిలిచిపోయి,ఇబ్బంది పడుతున్న ప్రజలకు



తక్షణమే మరమ్మత్తులు చెయ్యాలని అధికారులను కోరారు.

ఎమ్మెల్యే నష్టాన్ని వివరించిన తర్వాత, ప్రజలకు తక్షణ సహాయం అందించాలని మంత్రి ని విజ్ఞప్తి చేసారు.

పునరావాస కార్యక్రమాలు, ఆర్థిక సహాయం, దెబ్బతిన్న రోడ్లు, వంతెనల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని కోరారు.

ఈ ప్రభుత్వం, మంత్రి, ఈ విషయంలో త్వరగా స్పందించి ప్రజలకు అండగా ఉండి తక్షణమే ఆర్థిక సహాయం చెయ్యాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు దీపక్ తీవరి, డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ద శుక్లా, ఎస్పీ కాంతి లాల్ పాటిల్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

# బోనం ఎత్తిన పల్లె.



**పద్మక్రాంతి, ఆగస్టు 20, (కల్వకుర్తి ప్రతినిధి):**

వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామ లో బోనాలవేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి గ్రామదేవతలు పోతురాజు.పోచమ్మ. మైసమ్మ. ఈదమ్మ. దేవతలకు భక్తులు బోనాలు సమర్పించారు అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు యువకులు కేరింతల మధ్య బోనాలు ఊరేగింపు నిర్వహించారు గ్రామస్తులంతా పోతురాజు. పోచమ్మ. మైసమ్మ. ఈదమ్మ బోనాలు ఊరేగింపులో డబ్బు చప్పుళ్ళు డోలు వాయిద్యాల నడుమ శివశక్తుల పూనకాలు యువకులు పిల్లలు కేరింతలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి బోనాల సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది గౌడ కులస్తుల ఈరబోనం గ్రామస్తులని ఎంతగానో ఆకట్టుకున్నాది వీర బోనం నిర్వాహకులు బాదేపల్లి సాయిలు మాట్లాడుతూ గ్రామ ప్రజలు పాడిపంటలతో వర్షాలు బాగాపడి రైతులంతా సంతోషంగా ఉండాలని అమ్మవారు లని మొక్కుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాములు. మాజీ సర్పంచ్ జంగయ్య. కడారి శీను. జనగాల మల్లయ్య. రాజు. కృష్ణయ్య. బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సత్యనారి.దశరథం కన్నారావు. భాస్కర్. గ్రామస్తులు అధిక సంఖ్యలో ఉన్నారు.

## చిన్నారులని ఆశీర్వదించిన ఆచారి...



**పద్మక్రాంతి, ఆగస్టు 20, (కల్వకుర్తి ప్రతినిధి):**

ఆమనగల్ మండలం ఆకుతోటపల్లి గ్రామ పరిధిలోని సింగం సీనయ్య ఫంక్షనల్ లో శెట్టిపల్లి గ్రామానికి చెందిన కట్ట పర్వతాలు కూతుర్లు పుట్టు పంచల కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ బీసీ మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి గారు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బిజెపి సీనియర్ నేత తాండ్ర మల్లేష్. పర్వతాలు గోపాలు రాజు. ఉన్నారు.

## డి వి ఆర్ సతీమణి సి పి ఎం నాయకురాలు విజయమ్మ మరణం బాధాకరం..

**- మాజీ ఎమ్మెల్సీ గోరటి వెంకన్న**



**పద్మక్రాంతి, ఆగస్టు 20, (కల్వకుర్తి ప్రతినిధి):**

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన కీర్తిశేషులు కామ్రేడ్ వెంకట్ రెడ్డి సతీమణి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సి పిఎం నాయకురాలు విజయమ్మ అనారోగ్యంతో బాధపడుతు హైదరాబాదులోనీ వారి నివాసంలో మరణించడం జరిగినది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ గోరటి వెంకన్న.మార్చాల గ్రామానికి చేరుకొని విజయమ్మ మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలుపుతూ వారి కూతుర్లు సుమలత.సునీతల ను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చిలక బాల్రెడ్డి.మరియు బి అంజనేయులు.ఏపీ. మల్లయ్య, పరుశురాములు.కిషోర్.మాజీ యుటిఎఫ్ నాయకులు నిరంజన్.రంగారెడ్డి జిల్లా నాయకులు కానుగుల వెంకటయ్య.పిప్పల శివశంకర్.చెన్నయ్య.గ్రామ పంచాయతీ యూనియన్ మండల ఉపాధ్యక్షురాలు మైసమ్మ.గ్రామపంచాయతీ కార్మికులు ఉన్నారు.

## పట్నం హెూటల్ ను ప్రారంభించిన గంగా మోహన్

**పద్మక్రాంతి, ఆగస్టు 20, ( సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):**




సంగారెడ్డి పట్టణంలో పట్నం ఫ్లేవర్స్ అఫ్ తెలంగాణ హెూటల్ ను ప్రముఖ గంగా నర్సరీ చైర్మన్ ఐ సి మోహన్ ప్రారంభించారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బై పాస్ రోడ్డులో పట్నం ఫ్లేవర్స్ అఫ్ తెలంగాణ హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐ సి మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హెూటల్ ప్రత్యేకతలను వివరిస్తూ.. నాణ్యతతో కూడిన తెలంగాణ రుచులను హెూటల్లో అందించడమే కాకుండా పార్సెల్ సర్వీసును ఏర్పాటుచేసి ప్రజలకు చేరువ అవుతున్నారని హెూటల్ నిర్వాహకులను అభినందించారు. స్థానిక కౌన్సిలర్ రామప్ప మాట్లాడుతూ.. బై-పాస్ రోడ్డులో పట్నం హెూటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, సంతోషంగా ఉందని తెలిపారు. హెూటల్ నిర్వాహకులు కిరణ్, మధు మాట్లాడుతూ.. గతంలో తమ సంస్థ ప్రారంభించిన బ్రాంచులు ఆదరించినందుకుగాను ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని చుట్టుపక్కల గ్రామాల ప్రజలతోపాటు హైవే ట్రావెలర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సంగారెడ్డి బైపాస్ రోడ్ లో ప్రారంభించిన పట్నం ఫ్లేవర్స్ ఆఫ్ తెలంగాణ నూతన బ్రాంచ్ ను ప్రజలందరూ ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పట్నం ఫ్లవర్స్ ఆఫ్ తెలంగాణ హెూటల్ నిర్వాహకుల బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసిన కాంగ్రెస్ నాయకులు..




**పద్మక్రాంతి, ఆగస్టు 20, (కల్వకుర్తి ప్రతినిధి ):**

ఆమనగల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఐటీ, టెలికాం రంగాల పురోగతికి ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు.మాజీ మండల అధ్యక్షుడు మంగ్లీ రాములు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మానయ్య.యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. దేశంలో అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. ఐటీ, టెలికాం రంగాల పురోగతికి ఎనలేని కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవుల.మాజీ మండల అధ్యక్షుడు మంగ్లీ రాములు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మానయ్య.యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వజనని సేవా జ్యోతి అవార్డును అందుకున్న కంబాల శివలీల.



**గుర్రంపోడు:ఆగస్టు 20(పద్మక్రాంతి ప్రతినిధి)**

విశ్వజనని ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా కనగల్లు మండల కేంద్రానికి చెందిన మదర్ తెరిసా అవార్డు గ్రహీత డాక్టర్ కంబాల శివలీలా రెడ్డి సమాజానికి చేస్తున్నటువంటి సేవలను ఫౌండేషన్ చైర్మన్ బ్రహ్మానందం గుర్తించి కంబాల శివలీల రెడ్డికి విశ్వ జననీ సేవా జ్యోతి అవార్డును బుధవారం హైదరాబాద్ లోఅందజేయడం జరిగింది.ఈ అవార్డును హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ లో సినీ నటులు బాబు మోహన్,సమీర్, ప్రణయ్ కుమార్ ,రాగిణి, అప్పారావు,బాలాజీ,జెమినీ, సురేష్,రాజేందర్ కుమార్, ప్రముఖులు మురారి శెట్టి ,నట్టే రాగిణి,జబర్దస్త్ అప్పారావు, డిఎస్పి రాందాస్,వేణు,నిర్మల , మురారి,సినీనటి గీతా సింగ్ చేతుల మీదుగా అవార్డును అందజేయడం జరిగింది. అవార్డుకు ఎంపిక చేసి అందజేసిన భోగారపు బ్రహ్మానందం కు శివలీలా రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు.అవార్డు అందుకున్న డాక్టర్ కంబాల శివలీల రెడ్డికి పలువురు అభినందనలు తెలియజేశారు.

# జీవో 49 ని వెంటనే రద్దు చేయాలి.

**సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు సత్యాగ్రహ దీక్షకు మద్దతు.**

**మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి ఆంజనేయులు గౌడ్.**




**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 20,(పద్మక్రాంతి ప్రతినిధి):**

నిరవధిక సత్యాగ్రహ దీక్ష చేపట్టిన సిర్పూర్ కాగజ్ నగర్ బిజెపి ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు కి మద్దతు తెలిపినా మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి ఆంజనేయులు గౌడ్. రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వై కృష్ణకుమారి,అసెంబ్లీ కన్వీనర్ సొల్లు లక్ష్మి,జిల్లా కార్యదర్శి చేవూరి నవీన్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాభిప్రాయాన్ని తీసుకోకుండా, శాస్త్రీయమైన పద్ధతిని అనుసరించకుండా, ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మే 30న తడోబా రిజర్వు ఫారెస్ట్ ను కవ్వాల్ రిజర్వ్ ఫారెస్ట్ లో కలుపుతూ కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా, కాగజ్ నగర్ పరిధిలోని 334 గ్రామాలను రిజర్వు ఫారెస్ట్ గా పేరుకొంటూ అక్రమంగా తీసుకువచ్చిన జీ.ఓ.నెంబర్ 49 ని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసరి ఆంజనేయులు గౌడ్ డిమాండ్ చేశారు. నిరవధిక నిరహార దీక్ష చేపట్టిన సిర్పూర్ కాగజ్ నగర్ బిజెపి ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు కొమరం భీమ్ పోరాట స్పూర్తితో పార్టీలు ప్రజాసంఘాలు 49 జీవో రద్దు కోసం పోరాటాలు కొనసాగించాలని,రేవంత్ రెడ్డి ప్రభుత్వం దిగొచ్చి జీవో నెంబర్ 49 ను రద్దు చేసేంతవరకు బిజెపి పోరాటం సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు కోండ్ర మనోహర్ గౌడ్. జిల్లా కార్యదర్శి సమీర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి మహాకుంభ ప్రోక్షణ కార్యక్రమం..

**ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**షాద్ నగర్ 20 ఆగస్టు ( పద్మక్రాంతి ప్రతినిధి ):**

షాద్ నగర్ జానంపేట లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహా కుంభ ప్రోక్షణ మరియు పవిత్ర మహెూత్సవాలలో భాగంగా జరుగుతున్న మహా కుంభ ప్రోక్షణ పూజకార్యక్రమాలలో పాల్గొని వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మహెూత్సవాలలో టిటిడి బోర్డు మెంబర్ నర్సి రెడ్డి,అందే బాబయ్య,వంకాయల నారాయణ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కానుగ అనంతయ్య చింటూ ప్రతాపరెడ్డి,వెంకటరామిరెడ్డి,పలువురు నాయకులు ఒగ్గు కిషోర్,జయంత్ రెడ్డి,పాతూరి వెంకట రావు,సాయి ఈశ్వర్,నందిగామ శ్రీనివాస్,భాస్కర్ గౌడ్,మోహన్ రెడ్డి,దినేష్ సాగర్, పాండు, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మాన్యువల్ స్కావెంజర్స్ కమిటీలను గుర్తించలేదు.

- **ఈనెల 27 న అభ్యంతరాలు ఉంటే జిల్లా కలెక్టరేట్ లో తెలుపాలి.**

**రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 20, (పద్మక్రాంతి ప్రతినిధి):**

డా. బలరామ్ సింగ్ దాఖలు చేసిన డబ్ల్యూ. పి (సి) నెం. 324/2020 లో సుప్రీంకోర్టు -2013 20-10-2023 నాటి ఉత్తర్వులు, భారత ప్రభుత్వం జారీ చేసిన మాన్యువల్ స్కావెంజర్స్ యొక్క మార్గదర్శకాలు 01-02-2024 అనుసరించి మాన్యువల్ స్కావెంజర్స్ రిహాబిలిటేషన్ చట్టం ప్రకారం జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ రంగారెడ్డి జిల్లా స్థాయి, సబ్ డివిజనల్ మాన్యువల్ స్కావెంజర్స్ సర్వే కమిటీలను ఏర్పాటు చేశారు. అట్టి సర్వే నివేదికలో జిల్లాలో ఎటువంటి మాన్యువల్ స్కావెంజర్స్ ను గుర్తించలేదని తెలిసిందే. దీనిమీద ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 27 సాయంత్రం 5 గంటలలోపు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయం, ఐ.డి.ఓ.సి రూమ్ నెం.17, మొదటి అంతస్తు, కొంగరకలాన్, రంగారెడ్డి జిల్లాలో తెలుపాలని కోరారు.

# యాచారం లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

- **నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు**



**పద్మక్రాంతి, ఆగస్టు 20(యాచారం):**

మండల కేంద్రములో రాజీవ్ గాంధీ జయంతి ని ఘనంగా నిర్వహించారు ఈ జయంతి నీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు.నర్సింహ్మా అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ రాచర్ల . వెంకటేశ్వర్లు పాల్గొని, స్థానిక నాయకులతో కలసి,రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు, బ్రెడ్స్ పాకెట్స్ పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ .. రాజీవ్ గాంధీ గారు అతిచిన్న వయసులో మన దేశానికి ప్రధాని కావడము గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ డైరెక్టర్ గులాం అక్బర్ , డీసీసీ అధికార ప్రతినిధి వరి కుప్పల సుధాకర్ , డీసీసీ కార్యదర్శి ఉప్పల భాస్కర్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోటే. శ్రీశైలం , బి.సి. సెల్ మండల ప్రెసిడెంట్ వరికుప్పల తిరుమ లేష్, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పాశం జయప్రకాశ్ , యువజన నాయకుడు దొంతమోని శ్రీకాంత్ గౌడ్ , యాచారం గ్రామ శాఖ అధ్యక్షుడు రెడ్డి వెంకట్ రెడ్డి ,కొత్తపల్లి గ్రామా ప్రెసిడెంట్ రాణి భాయ్ , చౌదర్పల్లీ గ్రామా అధ్యక్షుడు శ్రీశైలం , నాయకులు ముచ్చర్ల యాదగిరి , వెంకటేష్ ,జంగయ్య ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పరమహంస సద్గురు పూలాజీ బాబా 101వ జన్మదిన వేడుకలు.

## పోస్టర్స్ ని ఆవిష్కరించిన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి.

**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 20,(పద్మక్రాంతి ప్రతినిధి):**



ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి చేతుల మీదుగా ఆగస్టు 30న జరిగే శ్రీ శ్రీశ్రీ పరమహంస సద్గురు పూలాజీ బాబా 101వ జయంతి మహెూత్సవ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం వైభవంగా జరిగింది.
ఈ శుభ సందర్భంలో సద్గురు పూలాజీ బాబా ఆశీస్సులు పొందేందుకు భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని ఎమ్మెల్యే కోరారు.
స్థలం: శ్రీ శ్రీ పరమ హంస సద్గురు పూలాజీబాబా, సిద్దమహా యోగ పీఠ ధర్మ సేవ సమితి, సిద్దేశ్వర్ ట్రస్ట్, పట్నాపూర్ గ్రామం, జైనూర్ మండలం. ఈ కార్యక్రమం లో పూలజీ బాబా సంస్థాన అధ్యక్షులు శ్రీ ఇంగ్లే కేశవ్ దాదా, ఆదివాసి సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు కూడే కైలాష్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు గారులే నారాయణ, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ముకాడే విష్ణు, అనారపల్లి మాజీ సర్పంచ్ పాట్నాపూర్ పటేల్, గిరే సుదం తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# పరిశ్రమలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి.

- పరిశ్రమ, ఫైర్, కాలుష్య నియంత్రణ అధికారులతో సమావేశం.
- అధికారులను ఆదేశించిన జిల్లా రెవెన్యూ అధికారి సంగీత.




**రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 20 (పద్మక్రాంతి ప్రతినిధి):**

సంగారెడ్డి జిల్లా పాశమైలారం వంటి సంఘటనలు పునరావృతం కాకుండా పరిశ్రమలలో భద్రతా పరంగా ప్రమాణాలను తనిఖీ చేసి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో డీఆర్ ఓ అధ్యక్షతన జిల్లా స్థాయి డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, జిల్లా ఫైర్ ఆఫీసర్, జీఎం ఇండస్ట్రీస్, కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, %×% డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్, బాయిలర్ ఇన్స్పెక్టర్, బూలాడ్రాగ్, ఫార్మా, ఫార్ములేషన్ ఫ్యాక్టరీ ప్రతినిధులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్ సంగీత మాట్లాడుతూ... సంగారెడ్డి జిల్లా పాశమైలారం వంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా తనిఖీలు, తెలంగాణ ప్రభుత్వం లేబర్, ఎంప్లాయిమెంట్, ట్రైనింగ్, ఫ్యాక్టరీస్ విభాగం జారీ చేసిన జీవో ఆర్టీ నెం.331 ప్రకారం జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం, వాటి ద్వారా తక్షణమే పరిశ్రమల ఆకస్మిక తనిఖీలు చేపట్టడం, తనిఖీ షెడ్యూల్ రూపొందించి, వెంటనే తనిఖీలు దశల వారీగా నిర్వహించాలని అన్నారు. తొలి దశలో జిల్లాలోని అన్ని కెమికల్ పరిశ్రమలు, ఫార్మాస్యూటికల్ పరిశ్రమలను నెలలోపు పూర్తిగా తనిఖీ చేయాలన్నారు. ఫైర్ సేఫ్టీ పనిచేస్తుందా లేదో గుర్తించాలని, ఎంత మంది కార్మికులు పనిచేస్తున్నారు, పని గంటలు తెలుసుకోవాలన్నారు. ముఖ్యంగా కార్మికుల భద్రతకై క్రమం తప్పకుండా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు మాక్డ్రిల్ నిర్వహించాలని ఆమె తెలిపారు. పారిశ్రామిక వాడల్లో పనిచేసే కార్మికుల భద్రత కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఏమైనా ఉల్లంఘనలు, నిర్లక్ష్యం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, కార్మికులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పిస్తూ, భద్రతా చర్యలు ఖచ్చితంగా పాటించాలని డీఆర్ఓ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మి, పీసీబీ ఈఈ వెంకటనర్సు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ శ్యాంసుందర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ డి.వాల్యా, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఎన్.జీ.వైదేవి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగేశ్వర్రావు, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జంగయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో అగ్రగామిగా లయన్స్ క్లబ్




**పద్మక్రాంతి, ఆగస్టు 20, (కల్వకుర్తి ప్రతినిధి) :**

సమాజంలో సామాజిక సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి అగ్రగామిగా కొనసాగుతున్నదని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు కితాబు ఇచ్చారు. బుధవారం క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులు300 మందికి అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే వందల కోట్ల రూపాయలు సేవలు అందించడంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పాత్ర గొప్పదన్నారు. ఎంతోమందికి కంటి చికిత్సలు నిర్వహించి ప్రత్యేకమైన మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారని తెలిపారు. లైన్స్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో మరిన్ని సేవలందించాలని రమేష్ బాబు సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడుబచ్చు రామకృష్ణ మాట్లాడుతూ, సమాజంలోని పేద వర్గాలకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవలు అందిస్తున్నారు. సేవలకు ప్రత్యేకం లైన్స్ ఇంటర్నేషనల్ అన్నారు. క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కల్మిచర్ల రమేష్ మాట్లాడుతూ సేవలతోనే సార్ధకత లభిస్తుందన్నారు. జూలూరు రమేష్ బాబు జన్మదిన సందర్భంగా పేదలకు భోజనం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీధర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కల్మచర్ల గోపాల్.మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బా కిషన్. పోలా రాజేందర్.అప్పయ్యపల్లి శ్రీనివాస్.జూలూరు సత్యం. జూలూరు ప్రకాష్.పాలకూర రవి గౌడ్.దార మౌని గణేష్.శివ.జగదీశ్వర్.గోవిందు చంద్రయ్య.బాదం రాఘవేందర్.గుగ్గి లాషంకర్.జూలూరు సాయిబాబు. నారాయణ రాజు తదితరులు ఉన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- పది చదువుతున్న విద్యార్థులు వంద ఫలితాలు సాధించాలి.
- మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర భోగి.

**పద్మక్రాంతి,ఆగస్టు 20, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో:**





నవాబ్ పేట్ మండలంలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పరీక్షలలో 100. శాతం ఫలితాలు సాధించాలని కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. బుధవారం మండల పి. హెచ్.సి,జడ్.పి. ఉన్నత పాఠశాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను,అదేవిదంగా యన్మన్ గండ్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పి.ఎం.ఏ.వై సర్వేను కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతూ.. వర్షకాలంలో వచ్చే ప్రజలు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పి. హెచ్.సి.కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. గర్భిణీ స్త్రీ గురించి, ఓపీ మందుల లభ్యత, మెడికల్ ఆఫీసర్,వైద్య సిబ్బంది తో అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యకేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. మండలంలో డెంగ్యూ కేసులు, ఎన్ని ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలల సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. పాఠశాలలో బోధన, ప్రణాళికలో ఏదైనా ఇబ్బంది ఉందా, సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులకు పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పి.ఎం.ఏ.వై సర్వే ఏవిధంగా చేస్తున్నారని ప్రత్యక్షంగా పరిశీలించారు. అప్ లో ఫోటో క్యాప్చరింగ్ చేయటం, ఫేస్ అప్డేటెడ్ చేయటంలో టెక్నికల్ ఇబ్బందులు గమనించారు. సర్వే గురించి తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శిని సుష్మభారత్ ను ఆదేశించారు.ఈకార్యక్రమంలో ఎం.పి.డి.ఓ జయరాం నాయక్, ఎమ్మార్వో శ్రీనివాస్, మండల, అధికారులు ఉన్నారు.

# ఘనంగా కృష్ణ ట్రేడర్స్ కిరాణా షాప్ ప్రారంభోత్సవం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి దంపతులు
- నిర్వాహకులు రాజు,పవన్ లకు సింగిరెడ్డి శుభాకాంక్షలు

**మేడిపల్లి,ఆగస్ట్ 20,పద్మక్రాంతి:**



పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బుద్ధ నగర్లో నిర్వాహకులు రాజు, పవన్ ఆధ్వర్యంలో కృష్ణ ట్రేడర్స్ నూతన కిరాణా షాప్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి- ఉషారాణి దంపతులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.



# యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు...

## నాగర్ కర్నూల్ జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు.

**ఊర్కొండ, ఆగస్టు 20 (పద్మక్రాంతి):**

ఫర్టిలైజర్స్ దుకాణదారులు రైతులకు అవసరమైన యూరియాను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నాగర్ కర్నూల్ జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు పేర్కొన్నారు. బుధవారం ఊర్కొండ మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని రైతులకు సరిపడా యూరియాను అందుబాటులో ఉంచామని, ఎవరైనా డీలర్లు అధిక ధరలకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొని లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఫర్టిలైజర్ డీలర్లు విధిగా రైతులకు తెలిసే విధంగా స్టాక్ బోర్డులను అప్డేట్ చేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. రైతులు అవసరం మేరకు ఎరువులు తీసుకోవాలని పంట మొత్తానికి అవసరమైన ఫర్టిలైజర్స్ ఒకేసారి తీసుకుంటే ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. పంట పొలాల్లో యూరియా అవసరానికి మించి వాడడం వల్ల చీడ పీడలు పెరిగే ప్రమాదం ఉందని ఆయన సూచించారు. రైతులు నానో యూరియాను వినియోగించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని, సాధారణ యూరియాతో పోలిస్తే నత్రజని వినియోగ సామర్థం నానో యూరియాలో ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. నానో యూరియాను ఇతర పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవడం వల్ల రైతులకు శ్రవ-ంతో పాటు డబ్బు ఆదా అవుతుందన్నారు. రెండు మూడు దఫాలు వాడే సాంప్రదాయ యూరియా బదులు నానో యూరియాను వాడాలని ఆయన రైతులకు సూచించారు. ఉర్కొండ మండలంలో గత ఏడాది వానకాలంలో 151 ఎంటి యూరియా సరఫరా చేయగా, ఈ ఏడాది వానకాలంలో 427 ఎంటి యూరియా సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో రైతుల అవసరాలను తీర్చడానికి వ్యవసాయ శాఖ సిద్దంగా ఉందని ఈసందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంట సహాయ వ్యవసాయ సంచాలకులు కిరణ్ కుమార్, మండల వ్యవసాయ అధికారిని దీప్తి, తదితరులు ఉన్నారు.



# రెబ్బెన మండలం లో వరదల సమస్యల పై ఇంచార్జ్ మంత్రి కి వినతి




**రెబ్బెన, ఆగస్టు 20,(పద్మక్రాంతి):**

రెబ్బెన మండలనికి నీరు అందించే వట్టివాగు మెయిన్ కెనాల్ డి4 కొమ్ముగూడెం వద్ద గండిపడి తెగిపోయి రైతులకు ఇబ్బంది ఉంది కాబట్టి అట్టి గండిని పూడ్చి రైతులకు సకాలంలో నీరు అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

రెబ్బెన మండలం లోని వివిధ గ్రామపంచాయతీలలో మొన్న కురిసిన వర్షానికి పత్తి పంట మరియు వరి పంట పూర్తిగా దెబ్బతిని రైతులకు తీవ్ర నష్టం జరిగింది కాబట్టి పంట నష్టపరిహారం 20వేల రూపాయలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

వివిధ గ్రామాలకు కొత్త బ్రిడ్జి లు సాంక్షన్ చేయాలని పైకాజిగూడ, నక్కలగూడ, నంబాల, కొమురవెల్లి,

గతంలో మంజూరైనటువంటి కొండపల్లి, మాధవాయిగూడ టు జెండాగూడ , రాంపూర్, పులికుంట, బీటీ వేయాలని కోరారు. వట్టి వాగు ప్రాజెక్టు కింద పని చేస్తున్నటువంటి లష్కర్లను పర్మనెంట్ గా ఇరిగేషన్ డిపార్ట్మెంట్లో తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావు కి ఎమ్మెల్యే కోవలక్ష్మి వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో కార్నాథం సంజీవ్ కుమార్, రంగు మహేష్ గౌడ్, అలీ బాయ్, వినోద్ జైస్వాల్, ఉబేదుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# బోధన సిబ్బంది సమస్యల పరిష్కరించాలని వి.సి కి వినతి పత్రం

## తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం డిమాండ్



**పద్మక్రాంతి ఆగస్టు 20 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం ఆధ్వర్యంలో బోధన సిబ్బంది సమస్యల పరిష్కరించాలని కోరుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర స్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం విసి అల్దాస్ జానయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ జి సి హెచ్ విద్యాసాగర్ వినతి పత్రం సమర్పించారు. బోధనేతర సిబ్బంది ప్రధాన సమస్యలైన ప్రమోషన్ల నిరాకరణ శాస్త్రీయత లేని స్కూల్ కార్డు రూపకల్పన గత మూడు నెలలుగా ఉద్యోగులలో తీవ్ర అసంతృప్తిని రగిలిస్తుందని సహేతుకతలేని విశ్వాసనీయత లేని అసంబంధ స్కోర్ కార్డు రూపకల్పన వల్ల విశ్వవిద్యాలయ నిరంతర అభివృద్ధికి పాటుపడే ఉద్యోగులు ప్రమోషన్లలో నిరాకరణకు గురికావాల్సి వస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం తెలిపింది.అదే విధంగా ఉద్యోగుల విన్నపాలను పుట్టదాకలు చేస్తూ న్యాయమైన సమస్యలను పరిష్కరించకుండా తీవ్ర జాప్యం చేస్తూ ఉద్యోగులలో వివిధ స్థాయిల మధ్య తీవ్ర అంతరాలను కలిగిస్తున్నరని శాస్త్రవేత్తల సంఘం పేర్కొంది. విశ్వవిద్యాలయ బోధన సిబ్బంది కొరత మౌలిక వసతులు లేమిని అర్థం చేసుకోకుండా ప్రపంచ స్థాయి ర్యాంకింగ్ల అనే లక్ష్యాలతో కాలదూరమైన లక్ష్యాలు ఏర్పరచుకొని ఈరోజు ప్రమోషన్లు నిరాకరణ నూతన స్కోర్ కార్డు రూపకల్పన తీవ్ర చర్చనీయాంశమైందని శాస్త్రవేత్తల సంఘం వివరించింది.ఈ స్కోర్ కార్డు నిరుద్యోగులలో తీవ్ర అలజడి అసంతృప్తికి కారణమవుతుంది విశ్వవిద్యాలయాన్ని జాతీయ ప్రపంచ స్థాయిలో నిలబెట్టడానికి నిరంతరం కృషి చేస్తున్న బోధన సిబ్బందికి ప్రభుత్వం నుంచి బడ్జెట్ లేకపోవడం మౌలిక వసతులు కొరత అధ్యాపక విద్యార్థి నిష్పత్తి పాటించకపోవడం తీవ్ర ఒత్తిడిలో కూడా విశ్వవిద్యాలయ అభివృద్ధిని కాంక్షించే ఉద్యోగుల అభివృద్ధి మెరుగుపరచాలని వైస్ ఛాన్సులర్ ను శాస్త్రవేత్తల సంఘం కోరింది. ఇప్పటికైనా శాస్త్రీయత హేతుబద్ధత కాలానుగున స్కోర్ కార్డుని రూపొందించి సకాలంలో అమలు చేసి ఉద్యోగుల మనలను పొందాలని టాసా మరియు బోధన సిబ్బంది విశ్వవిద్యాలయ అధికారులను ఉపకులపతి రిజిస్టర్ ను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం అధ్యక్షులు డాక్టర్ కే పవన్, ఉపాధ్యక్షులు డాక్టర్ కమలాకర్, ప్రధాన కార్యదర్శి చల్ల సౌజన్య, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ రమేష్, కోశాధికారి డాక్టర్ పి ప్రశాంత్, సభ్యులు డాక్టర్ సంపత్, సాయికుమార్, డాక్టర్ సంధ్య కిషోర్,శాస్త్రవేత్తలు పాల్గొన్నారు

# అవినీతి చేసిన వారిపై కఠిన చర్య తీసుకోవాలి!

**పద్మక్రాంతి, ఆగస్టు 20(యాచారం):**

మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో డ్వాక్రా గ్రూపు మహిళల నుంచి రూ .2 కోట్ల అవినీతి పై ఎస్బిఐ బ్యాంక్ ముందట ధర్నా జరిగిన విషయం పై వారం రోజులైనా ఏమి చెప్పక పోవడం తో విచారణ వేగవంతం చేసి అవినీతి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బుదవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో యాచారం ఎస్బిఐ మేనేజర్ కి మెమో రండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి.అంజయ్య జిల్లా నాయకులు పుష్ప, మండల నాయకులు సొంటే రాములు, మణికంఠ గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.



RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# సొంత వ్యాపారమే ఆర్థికాభివృద్ధికి దిక్సూచి..

- ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి
- మహాలక్ష్మి ఎలక్ట్రికల్ శానిటరీ అండ్ ఇంజనీరింగ్ షాప్ ప్రారంభోత్సవం
- ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్ నగర్ 20 ఆగస్టు ( పద్మక్రాంతి ప్రతినిధి ):**

ఆర్థికంగా ఎదగాలంటే సొంత వ్యాపారమే ఉత్తమమైన మార్గమని వ్యాపారంలో వచ్చే ఒడిదుడుకులను ఎదుర్కొని నిలబడితేనే వ్యాపారంలో విజయం సొంతవ-ుతుందని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. మొగిలిగిద్ద గ్రామంలో ఫరుక్ నగర్ శివ నూతనంగా ఏర్పాటు చేసిన మహాలక్ష్మి ఎలక్ట్రికల్,సానిటరీ అండ్ ఇంజనీరింగ్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై ప్రారభించారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బాల్ రాజు,గుట్ట రాజు, కంది వనం శివ,అన్వారీ రాజు,బుగ్గ క్రిష్ణ,రాములు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పద్ధతిలోనే మున్సిపాలిటిలో నీటి సరఫరా జరగాలి

**- టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



**పద్మక్రాంతి, ఆగస్టు 20, ( సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):**

సంగారెడ్డి మున్సిపాలిటీలో 2010 సంవత్సరంలో మంజీరా వాటర్ స్కీమ్ ప్రారంభించినప్పుడు ఒకేసారి పది ట్యాంక్ లు నిండేవని. గంటన్నర సమయం నీటి సరఫరా జరిగేది.. ఇప్పుడు ఎందుకు అలా జరగడం లేదని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అధికారులను ప్రశ్నించారు. పాత పద్ధతిలోనే తిరిగి సంగారెడ్డి మున్సిపాలిటీ లో నీటి సరఫరా జరగాలని.. అందుకు గాను ఏం చేయాలో ప్రణాళిక రూపొందించాలని అధికారులకు ఆయన సూచించారు. సంగారెడ్డి పట్టణం లోని రాజంపేట మున్సిపాలిటీ ఫిల్టర్ బెడ్ లో మున్సిపల్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అధికారులతో కలిసి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తనిఖీ చేశారు. అనంతరం సంగారెడ్డి ప్రజలకు స్వచ్ఛమైన మంజీరా నీళ్ల సరఫరా పై సమీక్ష సమావేశం నిర్వహించారు. గతంలో మిషన్ భగీరథ కోసం సింగూర్ ప్రాజెక్ట్ వద్ద వంద కోట్లతో ఫిల్టర్ బెడ్ నిర్మించారు పదేళ్ల పాటు ఒక కాంట్రాక్టర్ కు మెయింటేనెన్స్ కు ఇవ్వగా ఆ కాంట్రాక్టర్ సరిగా పట్టించుకోక పోవడం తో డిస్ట్రిబ్యూషన్ లైన్స్ పాడై సరఫరా కు ఇబ్బంది అవుతుందని జగ్గారెడ్డి కి అధికారులు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న లైన్ల స్థానం లో మిషన్ భగీరథ లైన్ లు ఏర్పాటు చేశారని, అవి నాణ్యత లేకపోవడం తో ఇబ్బందులు అవుతున్నాయ జగ్గారెడ్డి కి అధికారులు తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా కాకుండా ఉమ్మడి రాష్ట్రం లో మాదిరి 10 ట్యాంక్ ల ద్వారా మంజీరా నీటి సరఫరా జరగాలని జగ్గారెడ్డి అధికారులకు సూచించారు. అందుకు తగ్గ ప్రణాళికలు, అవసరమైన నిధులు ఎన్ని అవసం-మావుతాయి అనే విషయం పై బడ్జెట్ ప్రణాళిక రూపొందించమని సంబంబధిత అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్ పిలు 100% అక్షరాస్యత సాధించే లక్ష్యంతో కృషి చేయాలి

- రాజేంద్రనగర్ మండలం విద్యాధికారి శంకర్ రాథోడ్






**పద్మక్రాంతి ఆగస్టు 20 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**

రాజేంద్రనగర్ మండలంలో నూటికి నూరు శాతం అక్షరాస్యత సాధించే లక్ష్యంతో మండల రిసోర్స్ పర్సన్లు కృషి చేయాలని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ ఎంఆర్ పిలను ఆదేశించారు. బుధవారం రాజేంద్రనగర్ లోని మండలం వనరుల కేంద్రంలో నవ భారత్ సాక్షరత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శంకర్ రాథోడ్ మాట్లాడుతూ.... మండల రిసోర్స్ పర్సన్ లు అందరూ అక్షరాస్యత సాధించే దిశగా పనిచేసే వంద శాతం అక్షరాస్యత సాధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాల సాధనకై పనిచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మండల రిసోర్స్ పర్సన్లు శ్రీ శ్రీనివాస్ రెడ్డి, క్షణ కార్యక్రమంలో నవభారత సాక్షరతా కార్యక్రమం గ్రామస్థాయిలో ఎలా నిర్వహించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో విఆర్పిలు రవీందర్ రెడ్డి రాజు శ్రీనివాస్ కృష్ణ, జిహెచ్ఎంసి ఆర్పీలు సిఆర్పిలు పాల్గొన్నారు.

# కట్టవారిగూడెంలో ఘనంగా శ్రావణమాసపు బోనాల పండుగ.



**గుర్రంపోడు:ఆగస్టు 20(పద్మక్రాంతి ప్రతినిధి)**

గుర్రంపోడు మండలంలోని కట్ట వారి గూడెం గ్రామంలో బుధవారం గ్రామస్తులు, చామలేడు మాజీ సర్పంచి చాడ చక్రవర్తి ఆధ్వర్యంలో శ్రావ-ణమాసపు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్ళతో యువకుల నాట్యాలతో గ్రామంలోని వీధులలో ఊరేగింపు నిర్వహించి గ్రామదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో చామలేడు మాజీ సర్పంచ్ చాడ చక్రవర్తి, పర్సనబోయిన వెంకన్న,కట్ట సురేష్,రామకృష్ణ,డాక్టర్ రామకృష్ణ,చాడ రాంబాబు, మారగోని నరసింహ,కట్ట నరసింహ,కట్ట వెంకన్న,రవి,అంజి,మహేష్ బాబు,ప్రవీణ్ జి శంకర్ చంద్రమౌళి,శివాజీ యూత్ సభ్యులు రాము,మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 26న బోయిన్ పల్లిలో పెన్షన్ దారుల సన్నాహక సదస్సును జయప్రదం చేయాలి.



**పద్మక్రాంతి, ఆగస్టు 20, మిడ్జిల్ ప్రతినిధి:**

ఈనెల 26న జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలోనీ బోయిన్ పల్లిలో పెన్షన్ దారుల సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర బిక్షపతి మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసమా వేశానికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరవుతారన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగుల పెన్షన్ రూ. 6000, వృద్ధులు, వితంతువుల, ఒంటరి మహిళలు, ఇతర పెన్షన్లను, రూ. 4000 పెంచుతామని చెప్పిన హామీలు సీఎం రేవంత్ రెడ్డి మర్చిపోయారని ఎద్దేవా చేశా-రు. ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో విహెచ్ పిఎస్ జాతీయ నాయకులు బీకే. నర్సిములు, ఎమ్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివకుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగాళ్ళ సురేష్ మాదిగ, వి. హెచ్. పి. ఎస్ నాయకులు వెంకటయ్య, జంగయ్య, గ్రామ ప్రజలు బాల్లయ్య, జంగయ్య, సీతయ్య,రామయ్య, బక్కయ్య శంకరయ్య, ఎల్లమ్మ, లక్ష్మమ్మ, బీమమ్మ, జంగమ్మ, మైసమ్మ, రాములమ్మ, సుక్కమ్మ చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితిపండుగలు భక్తిని చాటాలి

**పాపన్నపేట. అగస్ట్. 20 (పద్మక్రాంతి)**



పండగలుభక్తిని చాటాలి. కానీ విషాదాలు కావద్దు. వినాయక చవితి ఊరేగింపులు, శోభాయాత్రలు తగిన జాగ్రత్తలతో నిర్వహించుకోవాలి. వినాయక విగ్రహాలు వీలైనంత చిన్నవిగా ఉండాలన్నారు. పరిమితికి మించి పెద్ద విగ్రహాలు తెచ్చేటప్పుడు, నిమజ్జన సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉ ఒదన్నారు. మండపాల డెకరేషన్, సౌండ్ బాక్స్ ల ఏర్పాట్లలో విద్యుత్ తో జాగ్రత్తగా ఉండాలి. మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా ఆన్ లైన్ లో అనుమతి తీసుకోవాలి. నిమజ్జనం సమయంలో మత్తు పదార్థాలు సేవించవద్దని, చెరువులు, కుంటల్లో లోతుకు వెళ్లొద్దని పాపన్నపేట ఎస్సై %ూ%.శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

# యూరియా అందుబాటులో ఉంది

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్






**పాపన్నపేట, ఆగస్టు 20 (పద్మక్రాంతి)**

రైతులెవరూ యూరియా కోసం ఆందోళన చెందవద్దని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. పాపన్నపేట మండలం లక్ష్మీనగర్ లోని ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంటలకు సరిపడ యూరియా,ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆ కేంద్రాన్ని పరిశీలించి నిర్వాహకులకు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా తహసీల్దార్ సతీష్ కుమార్,వ్యవసాయ అధికారి నాగమాధురి,ఏఈవో లు జనార్దన్,నాగరాజు తదితరులు ఉన్నారు .

# ఐటి విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ.

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి.
- ఆరుట్ల నోముల గ్రామాల్లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాలు.

**పద్మక్రాంతి,ఆగస్టు 20 (ఇబ్రహీంపట్నం ప్రతినిధి):**

ఐటీ విప్లవ పితామహుడు రాజీవ్ గాంధీ అని, ఆధునిక భారత రూపకల్పన కోసం విశేషంగా కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను మంచాల మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు రావుల భాషయ్య, దాసరమోని రమేష్





నోముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షకార్యదర్శులు పల్లాటి రవీందర్, కందకట్ల ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ ముందుచూపు వల్లే భారతదేశం ఇప్పుడు ఆర్థిక, సాంకేతిక రంగాల్లో పటిష్టంగా మారిందన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్, యువతకు 18 ఏండ్లకే ఓటు హక్కు కల్పించడం వంటి నిర్ణయాలు రాజీవ్ గాంధీ హయాంలో తీసుకున్నవే అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్లు అనంగల్ల యాదయ్య, వల్లూరి ముత్యమయ్య, మోహన్ నాయక్, మాజీ ఎంపీటీసీ పల్లాటి జయానందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజుగౌడ్, పాశం వెంకటేష్, పంబాల బుగ్గ రాములు, జైపాల్ రెడ్డి, చెరుకు నర్సింహా, బుట్టి కృష్ణ, మార లక్ష్మణ్, కంబాలపల్లి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయురాలు రూపా దేవికి పీహెచ్ డీ పట్టా



**పద్మక్రాంతి ఆగస్టు 20 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**

జడ్పీహెచ్ఎస్ శివరాంపల్లి పాఠశాలలో సీనియర్ ఉపాధ్యాయురాలైన రూపాదేవికి ఉస్మానియా యూనివర్సిటీ నుండి పిహెచ్ డీ పట్టా ప్రధానం చేశారు. ప్రముఖ హిందీ రచయిత రాజేంద్ర యాదవ్ కథాసాహిత్యం పై పరిశోధన చేసి థీసెస్ సమర్పించినందుకు గాను రూపా దేవికి ఈ పట్టా లభించింది. ఆగస్టు 19 వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన 84 వ స్నాతకోత్సవ కార్యక్రమం లో తెలంగాణ గవర్నర్ ఉస్మానియా యూనివర్సిటీ చాన్సలర్ గౌరవ శ్రీ జిష్ణుదేవ్ వర్మ, వైస్ చాన్సలర్ ప్రో. కుమార్ మొలుగారం సమక్షంలో ముఖ్యంగా అతిథి ఐఎస్ఆర్ఓ ఛైర్మెన్ డా. వి. నారాయణన్ గారి చేతుల మీదుగా డాక్టర్ పట్టా పుచ్చుకోవడం జరిగింది.

రూపాదేవికి పిహెచ్ డీ పట్టా అందుకోవడం పట్ల పాఠశాల సిబ్బంది, కుటుంబసభ్యులు, బంధు మిత్రులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు.

# భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు స్మరించుకుందాం.

- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ధ.సుధాకర్ రెడ్డి.



**వికారాబాద్, ఆగస్టు 20, (పద్మక్రాంతి)**

భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ సేవలు స్మరించుకుందామని వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ధ. సుధాకర్ రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ శాసనసభ సభాపతి, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు అర్ధ.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళి అర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..భారతదేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. దేశంలో ఐటీ రంగాన్ని, పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపిన ఆపద్బాంధవుడని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ మాజీ పిఏసిఎస్ చైర్మన్ కిషన్ నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో ఘనంగా కోట మైసమ్మ బోనాలు.

- హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.





బోనాలకు హాజరైన దేప భాస్కర్ రెడ్డి.

**మహేశ్వరం, ఆగస్టు 20, (పద్మక్రాంతి ప్రతినిధి):**

మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని గడికోట మైసమ్మ బోనాలు భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈఉ త్సవాలకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరై మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల సందర్భంగా అశేష జనవాహినిగా తరలివచ్చిన భక్తులకు స్వాగతం పలుకుతూ, అందరికీ బోనాల ఉత్సవ శుభాకాంక్షలు అమె తెలిపారు. ఈకార్యక్రమంలో మహేశ్వరం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



కోట మైసమ్మ బోనాలలో కాంగ్రెస్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులతో కలిసి పాలుపంచుకొన్నారు. ఈకార్యక్రమంలో కూన యాదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కాకి ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక



# ఫౌజీ నుంచి ప్రభాస్ లుక్ లీక్

## ▪ అలాంటివి షేర్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిక

హను రాఘవపూడి, ప్రభాస్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న 'ఫౌజీ' సినిమా నుంచి ప్రభాస్ లుక్ లీకైంది. అందులో ఈ హీరో వింటేజ్ లుక్‌లో కనిపించడంతో అది క్షణాల్లో వైరలైంది. నెటిజన్లు దాన్ని తెగ షేర్ చేశారు. తాజాగా దీనిపై నిర్మాణ సంస్థ స్పందించింది. కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది.



ఈ సినిమా కోసం ఎంతోమంది ఎదురుచూస్తున్నారని మాకు తెలుసు. చిత్రీకరణ సమయంలో సెట్స్ నుంచి ఓ ఫొటో బయటకు వచ్చిన విషయం మా దృష్టికి వచ్చింది. మీకు అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని ఇచ్చేందుకు మేం నిరంతరం కృషి చేస్తున్నాం. ఇలాంటి లీక్‌లు మా టీమ్ నైతికతను దెబ్బతీస్తాయి. అనధికారికంగా ఎవరైనా ఈ సినిమా ఫొటోలు షేర్ చేస్తే వారి ఖాతాలను తొలగించడమే కాకుండా సైబర్ నేరంగా పరిగణిస్తాం. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని నిర్మాణ సంస్థ తెలిపింది. ఇక 'ఫౌజీ' విషయానికొస్తే.. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో సిద్ధవ-ువుతోంది. ప్రభాస్‌కు జంటగా సోషల్‌మీడియా స్టార్ ఇమాన్వీ నటిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. 1940వ దశకంలో జరిగే కథగా.. మాతృభూమి ప్రజలకు న్యాయాన్ని అందించడానికి ఓ యోధుడు చేసే పోరాటంగా మూవీ రానుంది. వాస్తవ సంఘటనలకు కొంత ఫిక్షన్ జోడించి హను రాఘవపూడి ఈ కథను సిద్ధం చేశారు.

# హరిహరవీరమల్లు ఓటిటిలో క్లైమాక్స్‌లో కట్స్



పవన్ కల్యాణ్ తొలి పాన్ ఇండియా సినిమా 'హరి హర వీరమల్లు' ఓటీటీ ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ సినిమా థియేటర్ వె-ర్షన్‌లో కొన్ని మార్పులు చేసి ఓటీటీలోకి అందుబాటులోకి తెచ్చారు.

థియేటర్‌లో ఈ సినిమా విడుదలైనప్పుడు ఇందులోని కొన్ని సన్నివేశాలపై విమర్శలు వచ్చిన విషయం తెలిసిందే. కొన్ని సీన్స్‌లోని వీఎఫ్‌ఎక్స్ విషయంలో మరింత శ్రద్ధ వహించాల్సిందని కామెంట్స్ వినిపించాయి. ఇప్పుడు ఆ సన్నివేశాలను ఓటీటీ- వె-ర్షన్‌లో తొలగించినట్లు- సమాచారం. ముఖ్యంగా గుర్రపు స్వారీ సన్నివేశం, పవన్ కల్యాణ్ బాణం గురిపెట్టే సీన్స్‌ను థియేటర్లో విడుదలైన తర్వాత మార్పులు చేశారు. అయితే ఓటీటీలో ఈ సన్నివేశాలను పూర్తిగా కట్ చేశారని నెటిజన్లు పేర్కొంటున్నారు. క్లైమాక్స్‌లోనూ కొన్ని మార్పులు చేసినట్లు- తెలుస్తోంది. అసుర హననం పాట తర్వాత పార్ట్2 ప్రకటనతో సినిమాను పూర్తి చేశారట. -క్లైమాక్స్‌లో వచ్చే బాబీదేవోల్ సంభాషణలు, కొన్ని యాక్షన్ సన్నివేశాలను కూడా తొలగించారట. మొత్తం మీద చిత్రబృందం దాదాపు 15 నిమిషాల ఫుటేజ్‌ను కట్ చేసి ఓటీటీలో విడుదల చేసినట్లు- తెలుస్తోంది. జులై 24న పాన్ ఇండియా స్థాయిలో విడుదలైన ఈ మూవీ వన్‌మ్యాన్ షోగా పవన్ అభిమానులను ఆకట్టుకుంది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మూవీని రెండు భాగాలుగా తెరకెక్కించారు.

# మంచి లవ్ స్టోరీ కోసం మోక్షజ్ఞ చూపు



నందమూరి అభిమానులతో పాటు- సినీ ప్రియులంతా బాల్య నటవారసుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా మోక్షజ్ఞ లుక్ కూడా ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నటుడు నారా రోహిత్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇండస్ట్రీక్రి వచ్చేందుకు ఈ నందమూరి వారసుడు చాలా ఆసక్తిగా ఉన్నాడని తెలిపారు. ఇటీవల మోక్షజ్ఞతో మాట్లాడినప్పుడు కూడా స్క్రిప్ట్ కోసం చూస్తున్నట్లు- చెప్పాడు. ఈ ఏడాది చివర్లో, లేదంటే వచ్చే సంవత్సరం ప్రారంభంలో అతని ఎంట్రీ ఉండే అవకాశం ఉంది. ఇండస్ట్రీక్రి రావడం కోసం అతడు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. సినిమాల కోసమే లుక్ మార్చుకున్నాడు. గతంలో లుక్ కంటే ఇప్పుడు చాలా మార్పు వచ్చింది.

**బాలయ్య వారసుడి ఎంట్రీపై నారా రోహిత్**



ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ కోసం వెతుకుతున్నట్లు- ఈ మధ్య కలిసినప్పుడు చెప్పాడు. అలాంటి కథ ఉంటే ఈ ఏడాదిలోనే ఎంట్రీ- ఉండే అవకాశం ఉందని నారా రోహిత్ తెలిపారు. బాలకృష్ణతో తన మల్టీ స్టారర్‌పై నారా రోహిత్ స్పందించారు. గతంలో స్క్రిప్ట్ రెడీ చేసినట్లు- చెప్పారు. కథ రెడీ చేశారు. మా ఇద్దరికీ లుక్ టెస్ట్ కూడా చేశారు. కథ నచ్చింది. కానీ, ఆ సమయంలో ఆయనకు వరుస సినిమాలు, ఎలక్షన్స్ ఉండడంతో అది పట్టాలెక్కలేదు. బాలయ్య నటించిన మరో సినిమాలోనూ నేను అతిథి పాత్రలో చేయాల్సిఉంది. కానీ, అది కూడా కొన్ని కారణాల వల్ల కుదర్లేదు. ఆ సినిమా స్థానంలోనే ఆయన 'లెజెండ్' చేశారు. భవిష్యత్తులో బాలయ్యతో కలిసి నటించే అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆ రోజు కోసమే ఎదురుచూస్తున్నా అని నారా రోహిత్ చెప్పారు. ప్రస్తుతం నారా రోహిత్ నటించిన 'సుందరకాండ' విడుదలకు సిద్ధంగా ఉంది. ఆయన కథానాయకుడిగా కొత్త దర్శకుడు వెంకటేశ్ నిమ్మలపూడి తెరకెక్కించిన చిత్రమిది. శ్రీదేవి విజయ్‌కుమార్, వృతి వాఘని కథానాయికలు. ఈనెల 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది.




# సోషల్ మీడియా కామెంట్స్ పట్టించుకోను

పరదా విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉంది

సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోవడం మానేసినట్లు నటి అనుపమ పరమేశ్వరన్ కుండబద్దలు కొట్టారు. సోషల్ మీడియాలో వచ్చే కామెంట్స్‌ను పట్టించుకోను. నేను పరదా పోస్టర్స్ షేర్ చేసినప్పుడు కూడా కొందరు దీనికి నెగెటివ్ కామెంట్స్ పెట్టారు. 'అట్టర్ ఫ్లాప్ అవుతుంది' అన్నారు. ఆ వ్యాఖ్యలు మా సినిమాను నిర్ణయించలేవు. ఒకవేళ నిజంగానే ఇది ప్రేక్షకాదరణ పొందలేకపోయినా.. నేను ఒక మంచి సినిమా తీశాననే సంతృప్తి నాకు జీవితమంతా ఉంటుంది. ఆమె ప్రధాన పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన 'పరదా' ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను ఆమె పంచుకున్నారు.

కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో ఇలాంటి కామెంట్స్ విని బాధ పడేదాన్ని. అనుభవం వచ్చే కొద్దీ ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయి. గతంలో ప్రతి పోస్ట్‌కు వచ్చిన కామెంట్స్ అన్నీ చదివేదాన్ని. ఇప్పుడు నేను చెప్పాలనుకున్న విషయం చెప్పేసి వదిలేస్తున్నా. ఎవరెన్ని మాటలన్నా మనం జీవితంలో ముందుకు వెళ్లాల్సిందే అని అర్థం చేసుకున్నప్పుడు ఇవి చాలా చిన్న విషయాలుగా కనిపిస్తాయన్నారు. టిల్లు స్క్వేర్ తర్వాత నేను మాట్లాడే విధానంలోనూ మార్పు వచ్చింది. ఆ సినిమా విడుదలకు ముందు నాపై చాలా నెగెటివిటీ- వచ్చింది. రిలీజ్ అయ్యాక ప్రశంసలు వచ్చాయి. -ట్రైలర్ విడుదలయ్యాక నెగెటివిటీ- వస్తుందని తెలిసే ఆ పాత్రను ఎంపిక చేసుకున్నాను. అలాంటి రోల్స్‌ను అంగీకరించడమే ఒక సవాలు. వాటిని ఓకే చేయాలంటే ధైర్యం కావాలి. ఆ సినిమా ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ఎన్నో ఇబ్బందికర మైన ప్రశ్నలు అడిగారు. అలాంటి ప్రశ్నలు కేవలం మహిళలనే అడుగుతారు. హీరోలను ఎందుకు అడగరు?. వాళ్లకు వ్యూస్ రావడం కోసమే అలా ఇబ్బందికరమైన ప్రశ్నలు అడుగుతారు. వాటికి సమాధానాలు చెప్పలేకపోయానని తెలిపారు.

# బాహుబలి రీరిలీజ్ కోసం ఎదురుచూపు




భారతీయ సినీ చరిత్రలో సెన్సేషన్ సృష్టించిన సినిమా 'బాహుబలి'. ఇప్పటికీ ఆ మ్యాజిక్, ఆ ఎమోషన్ ఎక్కడ తగ్గలేదు. ఇప్పుడు అదే బాహుబలి సరికొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రెండు భాగాలను కలిపి, కొత్త సన్నివేశాలు జోడించి రూపొందించిన ఈ స్పెషల్ వెర్షన్‌కు పేరు - 'బాహుబలి ది ఎపిక్'. అక్టోబర్ 31న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమాపై, అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రభాస్, రానాలతో ఇప్పటికే ఒక స్పెషల్ ఇంటర్వ్యూ కూడా షూట్ చేసినట్లు- టాక్ ఉంది. అనుష్క కూడా పాల్గొనబోతుందన్న వార్తలు వినిపిస్తున్న, ఆ విషయాన్ని టీమ్ కన్ఫర్మ్ చేయలేదు. కానీ ప్రస్తుతం అనుష్క హైదరాబాద్‌లో ఉన్నందున సెప్టెంబర్‌లో జరిగే ఈవెంట్స్‌లో ఆమె పాల్గొనడం ఖాయమనే అంచనాలు ఉన్నాయి. వీరితో పాటుగా రమ్యకృష్ణ, తమన్నా, సత్యరాజ్, సుదీప్, నాజర్ తదితర తారలతో కూడా వరుస స్పెషల్ ఈవెంట్లు-, ఇంటర్వ్యూలు ఎ÷-లాన్ చేస్తున్నట్లు- సమాచారం. ఈ మొత్తం షెడ్యూల్‌ను కార్తికేయ పర్యవేక్షణలో సిద్ధం చేసారని తెలుస్తోంది.ఇక ఈ బాహుబలి ఎపిక్ రిలీజ్ కోసం అభిమానుల్లో క్రేజ్ రోజురోజుకీ పెరుగుతోంది. సహజంగానే దీనికి భారీ ఓపెనింగ్స్ ఖాయమని టాక్ వినిపిస్తోంది. జక్కన్న రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబు సినిమా షూట్‌తో బిజీగా ఉన్నప్పటికీ, అక్టోబర్ రెండో వారం నుంచి పూర్తిగా బాహుబలి ప్రమోషన్లపై దృష్టి సారించనున్నాడు. ఇక నిర్మాత శోభు యార్లగడ్డ వరల్డ్ వైడ్ రిలీజ్ కోసం గ్రాండ్‌గా ఎ÷-లాన్స్ చేస్తున్నారట. ప్రీమియర్లతో మొదలయ్యే ఈ వేడుకలు అంతర్జాతీయ స్థాయిలో జరుగనున్నాయి. ఒకవేళ ఈ 'సింగిల్ పార్ట్ ఎపిక్ ఫార్ములా' సక్సెస్ అయితే, భవిష్యత్తులో పుష్ప, కెజిఎఫ్ వంటి బ్లాక్‌బస్టర్లు కూడా ఇదే రూట్ ఫాలో అయ్యే ఛాన్స్ ఉంది.

Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.